ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
శనివారం 25-04-2026 పేజీలు : 16

# కబ్జా చెరలో...
## ఫీర్జాదిగూడ పెద్ద చెరువు

- చెరువు శిఖంలో మట్టిపోసి అక్రమ నిర్మాణాలు
- ఇరిగేషన్ అధికారులు ... పెద్ద చెరువుకు శాపం....!
- హైడ్రా వచ్చినా ఆగని కబ్జాలు..
- రక్షకులే భక్షులతో చేతులు కలిపి చెరువులు మిగులుతాయా..?
- మాయమవుతున్న చెరువులు,కుంటలు
- ఉనికి కోల్పోతున్న పెద్ద చెరువు.....



12 పేజీలో...



గతంలో ఎఫ్ టీఎల్ లో కూల్చివేత

# ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

6 పేజీలో...



## నాదెండ్ల భాస్కరరావు మృతి తీరని లోటు:
## నివాళులర్పించిన కేటీఆర్

5 పేజీలో...



## పట్టపగలే జెట్ స్పీడుతో దూసుకుపోతున్న ఇసుక మాఫియా...

పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 24. (విజన్ ఆంధ్ర) : పాల్వంచ కుంటి నాగుల గూడెం, పేట చెరువు, పాత పాల్వంచ మొర్రేడు వాగు నుండి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా... ఓ పక్క స్పెషల్ పోలీస్ తో కట్టడి చేస్తున్నామంటున్న పోలీస్ అధికారులు పట్టపగలే జట్టు స్పీడుతో ఇసుక ట్రాక్టర్లు దూసుకుపోతుంటే.... మెరుపు వేగంతో దూసుకుపోతున్న ట్రాక్టర్లను చూసి ప్రజలు భయాందోళనకు గురవుతుంటే ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు...



# ఎస్సీ, ఎస్టీల హక్కులపై రాజీ లేదు

15 పేజీలో...



## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత...

బోధన్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) : బోధన్ మండలం ఖండ్గావ్ మంజీరా పరివాహక ప్రాంతం నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్ ను శుక్రవారం పట్టుకున్నట్లు తహసీల్దార్ విఠల్ పేర్కొన్నారు. ట్రాక్టర్ ను రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఆయన తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



## ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన టీయూసీఐ నాయకులు..



బోధన్, ఏప్రిల్24 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా టియుసిఐ నాయకులు డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతును తెలిపారు. అనంతరం టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వానికి ఆ చిత్తశుద్ధి లేనట్లు కనపడుతుందని అందుకే మంత్రి పొన్నం ప్రభాకర్ లాంటి వారు సమ్మెపై ప్రభుత్వం సీరియస్ గా ఉన్నదని, సిబ్బందిని అడ్డుకుంటే పీడీ యాక్ట్ కింద కేసులు పెడతామని కార్మికులను భయభ్రాంతులకు చేసే ప్రకటనలను చేస్తున్నారని అన్నారు. సమ్మెను విచ్చిన్నం చేసే కుట్రలు పన్నుతున్నారని,ఇలాంటి కుట్రలను మానుకొని కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ బోధన్ డివిజన్ నాయకులు ఇర్షాద్, శంకర్, సాయిలు, లాలు, దేవయ్య, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లిలో శుభకార్యాల్లో పాల్గొన్న సర్పంచ్ జంగిడి శ్రీనివాస్



మల్హర్, ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలం ఎడ్లపల్లిలో గురువారం జరిగిన పలు శుభకార్యాల్లో గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ హాజరయ్యారు. మంథని దుర్గయ్య కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఆయన, అనంతరం కనుల సాగర్ కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను బేషరతుగా వెంటనే పరిష్కరించాలి

### -మాజీ మంత్రి వనమా డిమాండ్



కొత్తగూడెం ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) : ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పరిష్కారం కొరకు మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులతో కలిసిస్థానిక కొత్త గూడెం ఆర్టీసీ డిపో గేటు ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవతో పాటుగా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోరికలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేనియెడల టిఆర్ఎస్ పార్టీ తరఫున కొత్తగూడెం నియోజకవర్గంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ ఉద్యోగి శంకర్ గౌడ్ ది ప్రభుత్వ హత్యే అని ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యాప్తంగా 60 లక్షల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు సమ్మెకి మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.వెంటనే ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి,మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్,బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు,లావుడ్య సత్యనారాయణ,ముత్యాల రాజేష్,మల్లెల శ్రీరామ్ మూర్తి,బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సంకు బాపన అనుదీప్,మాజీ ఎంపీపీ బదావత్ శాంతి, బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా,బిఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,కార్పొరేటర్లు భూక్య రాంబాబు,సింధు తపస్వి, గుణచరణ్,మాజీ కౌన్సిలర్స్ రుక్మాంధర్ బండారి,వేముల ప్రసాద్,అంబుల వేణు,పల్లపు రాజు బిఆర్ఎస్ నాయకులు కనగల బాలకృష్ణ,మల్లెల రవిచంద్ర, ముత్యాల ప్రవీణ్,మిరియాల అలివేలు,ఆనంద్,శంకర్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## వల్లెంకుంట గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ

### - రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రియ సాగు వైపు మళ్లాలని రైతులకు సూచనలు

### - ఎన్ ఏం ఎన్ ఎఫ్ కిట్ల పంపిణీ



మల్హర్, ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలంలోని వల్లంకుంట గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయం పై అవగాహన, శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణలో రైతులు, కృషి సఖీలు,గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల వ్యవసాయ అధికారి శ్రీజ , వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మాణికుమార్ , వల్లంకుంట గ్రామ సర్పంచ్ బొమ్మ రజిత, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ పాల్గొని రైతులకు వివిధ అంశాలపై మార్గదర్శనం చేశారు. అధికారులు మాట్లాడుతూ వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడం,పంటల నాణ్యత దెబ్బతినడం, రైతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని వివరించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు సేంద్రియ వ్యవసాయం ఉత్తమం అని రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పై చైతన్యం పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో సేంద్రియ సాగును విస్తృతంగా ప్రోత్సహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమం విజయవంతంగా సాగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# తాడిచెర్లలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ రవాణా!

మల్హర్ , ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. మానేరు వాగును అడ్డుపెట్టుకొని కొందరు అధికార పార్టీ నాయకులు ఇసుకను తోడేస్తూ లక్షలు గడిస్తున్నారు. రాత్రి సమయం అయిందంటే చాలు, పదుల సంఖ్యలో ట్రాక్టర్లు మానేరు తీరంలో తిష్టవేసి ఇసుకను తరలిస్తున్నాయి.

**లబ్ధిదారుల భయం.. నేతల దందా:**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఈ దందా సాగుతుండటం గమనార్హం. “మేము పోసిన ఇసుకతో ఇల్లు కడితేనే మీకు బిల్లులు వస్తాయి” అంటూ అధికార పార్టీ నేతలు లబ్ధిదారులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం సదరు నాయకులు ముందస్తు ఒప్పందాలు కుదుర్చుకొని, కొత్తగా ట్రాక్టర్లను కొనుగోలు చేసి మరీ ఈ వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

**డోజర్లతో ఇసుక తోడేస్తూ..**

సాధారణంగా కూలీలతో ఇసుక నింపే క్రమంలో ఒక్కో ట్రిప్పుకు 600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఆ ఖర్చును కూడా తగ్గించుకోవాలనే దురాశతో ఓ చోటా మోటా నాయకుడు ఏకంగా ట్రాక్టర్ ఇంజన్‌కే డోజర్ యంత్రాన్ని అమర్చి మానేరు గర్భాన్ని ఛిద్రం చేస్తున్నారు. ఈ ఇసుకను తాడిచెర్లతో పాటు భూపాలపల్లి వంటి సుదూర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.

**అధికారుల ఉదాసీనతపై వెల్లువెత్తుతున్న విమర్శలు:**

కళ్లముందే ఇంత భారీ ఎత్తున అక్రమ రవాణా సాగుతున్నా.. పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. “మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు” అని సదరు నాయకుడు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండటం అధికారుల తీరుపై అనుమానాలకు తావిస్తోంది.

**అక్రమార్కులకు వరంగా మానేరు**

మానేరు వాగు ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది. ఈ అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. అర్ధరాత్రి దాటితే చాలు వందలాది ట్రాక్టర్లతో మానేరు తీరం జాతరను తలపిస్తోంది. భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు తాడిచెర్ల, పెద్దతూండ్ల, కాశీంపల్లి, జంగేడు ప్రాంతాల నుండి సైతం ట్రాక్టర్లు బారులు తీరి ఇసుకను తరలిస్తూ అక్రమార్కులు కాసుల వేటలో పడ్డారు. యథేచ్ఛగా సాగుతున్న ఈ అక్రమ దందాపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## గ్రామ అభివృద్ధిలో అందురూ భాగస్వాములు కావాలి

కుల్కచర్ల, ఎప్రిల్ 24(విజన్ ఆంధ్ర): గ్రామ అభివృద్ధిలో అందురూ భాగస్వాములు కావాలని దీప్లానాయక్ తండా సర్పంచి అంజలి తెలిపారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కుల్కచర్ల మండలం దీప్లానాయక్ తండాలో గ్రామ సభను నిర్వహించారు. సర్పంచి మాట్లాడుతూ...గ్రామ సభలను నిర్వహించడం ద్వారా గ్రామ సమస్యలను పరిష్కరించుకోవడానికి వీలుంటుందన్నారు. అందుకే ప్రజలందరికీ సమక్షంలో సభను నిర్వహించి గ్రామ అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు చెప్పారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచి తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హర్షద్, గ్రామ ప్రజలు భరత్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య రైతు సంఘం పోస్టర్ల ఆవిష్కరణ



కారేపల్లి,ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) అఖిలభారత ఐక్య రైతు సంఘం బహిరంగ సభకు సంబంధించి గోడ పత్రికలను సింగరేణి మండలం కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ కార్యదర్శి గూగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ మే11.12.13న కొత్తగూడెం జిల్లాలోనీ ఇల్లందు పట్టణంలో జరిగే జాతీయ అఖిలభారత ఐక్య రైతు సంఘం బహిరంగ సభ 11న 5గంలకు సింగరేణి గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభకు సింగరేణి మండలం నుండి బారిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,అఖిలభారత ఐక్య రైతు సంఘం మండలం అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వరావు,రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని భాస్కర్,ఉపాధ్యక్షులు పులక్ష్మి సత్తిరెడ్డి,రైతు సంఘం నాయకుడు బానోతు బాలు నాయక్, అఖిలభారత ఐక్య రైతు సంఘం సహాయ కార్యదర్శి శ్రీను,అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ సభ్యులు రావుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధ్యం

### -- దాసిరెడ్డిగూడెం సర్పంచ్ రాపోలు గోపి

యాదాద్రి ఏప్రిల్ 24 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ రాపోలు గోపి అధ్యక్షతన గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని, గ్రామ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రతపై ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వేసవికాలంలో తాగునీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అపర్ణ ఉప సర్పంచ్ రావుల ధనమ్మ పద్మా రెడ్డి వార్డు మెంబర్లు కొనపురి శ్రీశైలం బాలగోని నరసింహ రాపోలు మల్లేశం శ్యామల పాపయ్య.మాజీ ఉప సర్పంచులు పాలోజు రాజయ్య. బాలగోని మల్లయ్య గ్రామ నాయకులు గోద అచ్చయ్య బాలగోని బిక్షపతి డాక్టర్ తేజస్విని సెకండ్ ఏఎన్ఎం ఊదరి లక్ష్మి అంగన్వాడి టీచర్ రాపోలు సునీత ఆశా కార్యకర్తలు ఫాలోజు సంతోష కందుల ఊర్మిళ రాపోలు యాదయ్య రాపోలు బిక్షపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..

### తాగునీటి సరఫరా,వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం..

బోధన్, ఏప్రిల్24 (విజన్ ఆంధ్ర) : వేసవి దృష్ట్యా ప్రజలకు తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం బోధన్ పట్టణంలోని సబ్–కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని సమావేశపు హాలులో బోధన్,బాన్సువాడ నియోజకవర్గాల్లో తాగునీటి సరఫరా పరిస్థితి, వేసవి కార్యాచరణ ప్రణాళికపై సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తో కలిసి కలెక్టర్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి గ్రామంలో జనాభా, గృహాల సంఖ్య, ట్యాప్ కనెక్షన్ల వివరాలను నవీకరించి, సమర్థవంతమైన ప్రణాళిక కోసం సంరక్షించాలని సూచించారు. అన్ని ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లను క్రమం తప్పకుండా పరిశీలించి, చిన్నపాటి మరమ్మత్తులను గ్రామ పంచాయతీ మండల నిధులతో వెంటనే చేపట్టాలని తెలిపారు. గ్రామీణ తాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను జీపీ, మండల నిధులతో భర్తీ చేసి, నిరంతర సరఫరా కొనసాగించాలని పేర్కొన్నారు. హ్యాండ్ పంపుల ఫ్లషింగ్, మోటార్ల మరమ్మత్తులను ప్రాధాన్యతగా తీసుకుని, అన్ని నీటి వనరులు పనిచేసేలా చూడాలని అన్నారు. నీటి సరఫరాలో అంతరాయాలు కలిగిన వెంటనే స్పందించి,అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి నిల్వ ట్యాంకులను క్రమం



తప్పకుండా శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం ద్వారా నీటి నాణ్యతను కాపాడాలన్నారు. ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. సమగ్ర వేసవి ప్రణాళికను అమలు చేసి, అవసరమైతే ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా, సమస్యాత్మక గ్రామాల పర్యవేక్షణ వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, వేసవి కాలంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ నిరుపేద ఆడబిడ్డల తల్లిదండ్రులకు వరం

**-తెలంగాణ వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి.......**

**-286 మందికి 2,86,33,176 ల చెక్కుల పంపిణీ చేసిన పోచారం.......**

బాన్సువాడ ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర). కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ నిరుపేద ఆడబిడ్డ తల్లిదండ్రుల కు వరం అని శుక్రవారం తెలంగాణ వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో ని సి సి డి ఫంక్షన్ హాల్లో వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాల కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ లబ్దిదారులు 286 మందికి రూ 2,86,33,176/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు.



మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు. వర్ని మండలం 67 మంది లబ్ధిదారు లకు రూ 67,07,772, చందూర్ మండలం 33 మంది లబ్ధిదారు లకు రూ 33,03,828, మోస్రా మండలం 16 మంది లబ్ధిదారు లకు రూ 16,01,856, రుద్రూర్ మండలం 15 మంది లబ్ధిదారు లకు రూ. 15,01,740, కోటగిరి మండలం 96 మంది లబ్ధిదారు లకు రూ. 96,11,136, పోతంగల్ మండలం 59 మంది లబ్ధిదారు లకు రూ. 59,06,844. ఈ కార్యక్రమం లో వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పొతంగల్, మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలతో జాతర విజయవంతం చేయాలి

### - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా జాతర వాల్ పోస్టర్ విడుదల

చేవెళ్ల,ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): మహనీయుల ఆలోచనలను ఆచరణలోకి తీసుకువచ్చి జాతరను ఘనంగా నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 30న జరగనున్న మహనీయుల జాతర నేపథ్యంలో వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహనీయులు సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం నిర్మూలన కోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బసవేశ్వర మహరాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహానుభావుల త్యాగాలు సమాజానికి దిశానిర్దేశం చేశాయని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమగ్ర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంఛార్జీ పామేన భీం భరత్, కమిటీ వైస్ చైర్మన్ మాచన్ పల్లి రామస్వామి, కోశాధికారి ఏర్పుల మల్లేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ కాలనిలో రెండవ అంగన్వాడి సెంటర్ లో ఆరోగ్య లక్ష్మి కమిటీ వేయడం జరిగిందని 15వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజితవెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ 15 వార్డ్ కౌన్సిలర్ ఆకుల రజిత మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారం గర్భవతులకు బాలాంతరకు పిల్లలకు మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు లోపు పిల్లలకు పౌష్టిక ఆహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణీలు వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, గర్భవతులు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేసుకోవాలని మీ అందుబాటులో ఉండే ఆశా కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ గోపగోని శోభన్ బాబు కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, అంగన్వాడి టీచర్ సూపర్వైజర్ కవిత, ఆశా కార్యకర్త అనిత, ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలతో జాతర విజయవంతం చేయాలి

**- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా జాతర వాల్ పోస్టర్ విడుదల**

చేవెళ్ల,ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): మహనీయుల ఆలోచనలను ఆచరణలోకి తీసుకువచ్చి జాతరను ఘనంగా నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 30న జరగనున్న మహనీయుల జాతర నేపథ్యంలో వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహనీయులు సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం నిర్మూలన కోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బసవేశ్వర మహరాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహానుభావుల త్యాగాలు సమాజానికి దిశానిర్దేశం చేశాయని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమగ్ర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంఛార్జీ పామేన భీం భరత్, కమిటీ వైస్ చైర్మన్ మాచన్ పల్లి రామస్వామి, కోశాధికారి ఏర్పుల మల్లేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వెల్నెస్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అసద్ ఖాన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని చింతకుంట అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం..

నిజామాబాద్ ఏప్రిల్24:( విజన్ ఆంధ్ర ) వెల్నెస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అసాద్ ఖాన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు చింతకుంట గ్రామంలోని స్వచ్ఛంద సేవా సంస్థ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం మరియు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.. మానవత్వానికి మారుపేరు అయినా అసద్ ఖాన్ గారు సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉంటూ సమాజ సేవలో మరింత ముందుకు దూసుకు వెళ్లాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ – ఆపరేషన్స్ వినోద్ కుమార్, రెంజల్ మాజీ ఎంపిటిసి రవి, చింతకుంట స్వచ్ఛంద సేవా



సంస్థ చైర్మన్ మోహన్ గారు పోలీస్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు..

# కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం

## కుట్రలను తిప్పికొట్టిన హైకోర్టు.



పరిగి, ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర) : గత మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై చేస్తున్న దుష్ప్రచారాలను హైకోర్టు తిప్పికొట్టిందని బిఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు మాట్లాడుతూ కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక కాంగ్రెస్ పార్టీ రాసిచ్చిన స్క్రిప్ట్ అని పేర్కొన్నారు.
గత మూడేండ్లుగా రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు, మీడియా హంగామా, రాజకీయ డ్రామాలన్నీ హైకోర్టు ముందు బట్టబయలు అయ్యిందన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం, కాళేశ్వరాన్ని కాపాడాల్సింది పోయి ప్రతీకార రాజకీయాలతో కాలం గడుపుతుందన్నారు.రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే సరిపోయే ప్రాజెక్టును కావాలనే మూలనపడేసి మూడు ఏళ్లుగా తెలంగాణ రైతాంగాన్ని నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఏ సాక్ష్యాధారాలు లేకుండా కేసీఆర్ పరువు తీయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కమిషన్ ను రాజకీయ ఆయుధంగా వాడుకుందన్నారు.చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించకుండా బిఆర్ఎస్ నేతలను దోషిగా నిలబెట్టాలని చూడటం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనం అన్నారు. ఈ అహంకారానికి హైకోర్టు చెప్పు దెబ్బ లాంటి తీర్పును ఇచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భాస్కర్, వార్ల రవి, తాహేర్ అలీ, శశాంక్ రెడ్డి, మీది గడ్డ శ్రీనివాస్, ఆనం ఆంజనేయులు, నరేష్ యాదవ్, సర్పంచ్ హన్మయ్య, మాజీ సర్పంచులు జగన్, శ్రీనివాస్, శంకర్ నాయక్, మాజీ ఎంపిటిసి రవి, సీనియర్ నాయకులు కాలాపూర్ జంగయ్య, ఆకారపు రాజు, సేవియా నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పంచముఖ వీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు.

కుల్కచర్ల, ఎప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): కుల్కచర్ల మండలం దాస్యనాయక్ తండా సమీపంలో వన్నెకారికుచ్చ దగ్గర పంచముఖ వీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ లు హన్మంతు, బాల్ సింగ్, సర్పంచి కవిత, ఉప సర్పంచి రుక్యానాయక్, మాజీ సర్పంచి శంకర్ నాయక్ తెలిపారు. ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. ఉత్సవాల్లో భాగంగా నేడు శనివారం ఉదయం ధ్వజారోహణ, గణపతి నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆదివారం సింధూర పూజ, ద్వజ స్తంభ ప్రతిష్టాపన, అదే విధంగా సోమవారం సాయంత్రం బోనాలతో ఊరేగింపు, బండ్లు తిరిగే కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలందరూ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

## హాథిరామ్ మఠం ఆస్తులను కాపాడండి

**- శివా నాయక్, చైర్మెన్, బాలాజీ హాథిరాం బావాజీ ఆలయం**



తిరుపతి : అన్యాక్రాంతమైన హాథిరామ్ మఠం ఆస్తులను కాపాడాలని, హాథిరామ్ మఠం ఆస్తుల పరిరక్షణ కోసం బంజారా సామాజిక వర్గం నుంచి ప్రత్యేక కమిటిని తక్షణమే ఏర్పాటు చేయాలని తిరుపతి వేదాంతపురం విద్యుత్ నగర్ శ్రీ బాలాజీ హాథిరాం బావాజి ఆలయ చైర్మెన్ బుక్కే శివానాయక్ ఒక ప్రకటనలో హథిరాం మఠం అధికారులను ఉద్దేశించి డిమాండ్ చేసారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో వున్న హథిరాం బావాజీ వారి వేల కోట్ల మఠం ఆస్తులు క్రమంగా ఆక్రమణలకు గురి అవడం, ఇప్పటికే సుమారు 3650 ఎకరాల భూమి ఆక్రమణలకు గురి కావడాన్ని శివా నాయక్ ఖండించారు. బావాజీ మఠం ఆస్తులను కాపాడేందుకు బంజారా సమాజం ముందుకు వచ్చేందుకు సిద్దంగా వుందని, బంజారా మహంతులు, సాధు సంతులకు కూడా మఠంలో సరైన స్థానం లేని పరిస్థితి వుందని ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా బంజారా సమాజం మొత్తం ఏకమై ముందుకు వచ్చి, దేశ వ్యాప్తంగ వున్న హథిరాం మఠం ఆస్తులను కాపాడుకుం దామని శివా నాయక్ విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మఠం ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని, ప్రభుత్వ పెద్దలు కూడా మఠం ఆస్తుల పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలని శ్రీ బాలాజీ హాథిరామ్ బావాజీ ఆలయ చైర్మెన్ శివా నాయక్ కోరారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు

**- కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాలను మానుకోవాలి**

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర ) : లక్షల ఎకరాలు సాగునీటిని అందిస్తున్న కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాలను మానుకోవాలని బీఆర్ఎస్ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎరుపుల చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి బహదూర్ విమర్శించారు. పీసీ ఘోష్ నివేదిక తప్పు అనే విషయం హైకోర్టు తీర్పు వెల్లడయిందన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు... ఇప్పటికైనా ప్రభుత్వం కేసీఆర్, హరీష్ రావులను బదులాం చేయడం మానుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకోవాలని దృడ సంకల్పంతో అప్పటి సీఎం కేసీఆర్ 94 వేల కోట్ల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. పిసి గోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నేతల తీర్పులో మార్పు రావాలని, ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా యూదా ప్రతిపాదికన ప్రాజెక్టు పనులను పూర్తిచేసిన కేసిఆర్ హరీష్ రావు లను బధలాం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నేతలు



వివరించే తీర్పులో రాష్ట్ర ప్రజలు గమనించారని, హైకోర్టు తీర్పుతోనైనా నేతల ఆలోచనలను మార్పు రావాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై భారీ కెనాల్ను కాలువలు ఎన్నో ఉన్నాయని వాటికి అవసరమయ్యే సబ్ స్టేషన్ లో మోటర్లు వాటి మౌలిక వసతులను కల్పించారని గుర్తు చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ లోని కేవలం రెండు పిల్లలకు పగుళ్లు వస్తే ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అనే రీతిలో ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తీరును ప్రపంచ దేశాలు సైతం అభినందించాయని, సాగునీటి నిపుణులు సైతం ప్రశంకరించారని పేర్కొన్నారు. నేడు లక్షల ఎకరాల నీళ్లతో అందిస్తున్న ప్రాజెక్టుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయ పాల్పడడం సరికాదని, ఇప్పటికైనా కాళేశ్వరం ద్వారా పూర్తిస్థాయిలో నీళ్లు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నేడు మరణించిన ఆర్టీసీ డ్రైవర్ శంకరన్న మృతికి బీఆర్ఎస్ మంచాల మండల కమిటీ సంతాపాన్ని ప్రకటించారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకోకూడదని, ఎదిరించి పోరాడాలి గాని ప్రాణాలు తీసుకొని ఏం సాధించలేమని అన్నారు. ఆర్టీసీ కార్మికుల పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని, కాంగ్రెస్ సర్కార్ కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ఐదు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక మోసం చేసిందన్నారు. సర్కారు వైఖరితోనే కార్మికులు సమ్మెకు వెళ్లారని దుయ్యపట్టారు. ఆర్టీసీ ఉద్యోగులకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కేసిఆర్ హయాంలో 2023 ఆగస్టు లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే100 రోజులలో విలీనం చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాన్ని విస్తరించిందని ద్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ అండమ్ విష్ణువర్ధన్ రెడ్డి, నూతనగంటి శేఖర్, చిందం రఘుపతి, జంబుల కిషన్ రెడ్డి, బొడ్డు నాగరాజు గౌడ్, ఎరుపుల మల్లేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గంట విజయ్ కుమార్, చిందం జంగయ్య, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు బొట్టు ప్రవీణ్, ఆరుట్ల సర్పంచ్ మానుకోటి శోభా కుమార్, జాపాల సర్పంచ్ మంచాల రవి, సుదర్శన్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, అమరేందర్, లింగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారు



## – బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 24: ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర డివిజన్లో గల పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కట్టుబడి ఉన్నారని బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తి లోని రోడ్ నెం.01,02 లలో భూగర్భ డ్రైనేజీ పనులకు శుక్రవారం చంద్రారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్ .భగవంత రెడ్డి , పేర్ని ధర్మారావు, మహేష్ గౌడ్, ప్రభాకర్, ఆర్ .తిరుపతిరెడ్డి , జిబి కన్నారావు , తాటికిరణ్ , పి.శంకర్ రెడ్డి వనం ఆంజనేయులు . కె.యాదగిరి.ఎం కనక రెడ్డి.డి తిరుపతిరెడ్డి, సి.హెచ్ సత్యనారాయణ రెడ్డి, హెచ్. రాజు రెడ్డి , గోపాల్, శరత్ రెడ్డి, అరుణ , లక్ష్మి, సులోచన ,పద్మ ,శోభ ,జాలి తదితరులు పాల్గొన్నారు.

# జోర్ధార్ గ కొనసాగిన ఆరోగ్య శిభిరం

బాల్కొండ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 24:– నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో ఆరోగ్యం శిభిరం విద్యా ఆరోగ్య శాఖ వారిచే నిర్వహించారు. శిభిరంలో వేసవి వేడి తాకిడికి నివారణ కోసం ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్స్,రక్త హీనత, బి. పి. దోమల నివారణ జాగ్రత్తలు ఆరోగ్య సిబ్బంది వివరించారు.



# నాదెండ్ల భాస్కరరావు మృతి తీరని లోటు: నివాళులర్పించిన కేటీఆర్

## – మాజీ ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు..

## – నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ అగ్రనేతలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజకీయ ధురీణుడు నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు (కేటీఆర్) ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని భాస్కరరావు నివాసానికి వెళ్లిన కేటీఆర్.. అక్కడ ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులర్పించిన అనంతరం, నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కేటీఆర్ వ్యక్తిగతంగా కలిసి ఓదార్చారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న మనోహర్‌కు, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ కీలక నేతలు పాల్గొన్నారు: బిఆర్ఎస్ ఎల్ పి విప్, ఎమ్మెల్యే కె.పి వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఇతర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### రాజకీయాల్లో చెరగని ముద్ర

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు కీలక పాత్ర పోషించారని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. సీనియర్ నాయకుడి మృతి పట్ల రాజకీయ వర్గాల్లో తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది.

# సొంతింటి కల నెరవేర్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిది ఎమ్మెల్యే బోజ్జు

## - ఎదింటి పెద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## -ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఉట్నూర్, ఏప్రిల్ 24, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండలం చాందూరి, నాగపూర్ మరియు ఉట్నూర్ మండల కేంద్రంలోని ఫకీర్ గుట్టలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. లబ్దిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి పేదవారి కల నెరవేరుతుంది, మహిళలు ఆర్థికంగా స్థిరపడుతున్నారు, విద్యార్థులు ఉన్నత విద్య చదువుతూ మంచి భవిష్యత్ వైపు అడుగులు వేస్తున్నారని, మరెన్నో అబివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని, సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు , ఇందిరమ్మ లబ్దిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

కారేపల్లి,ఎప్రిల్ 24(విజన్ ఆంధ్ర) : మొక్కజొన్న రైతులను ఆదుకొని,మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటించి కొనుగోలు కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని సింగరేణి మండల బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర శాఖ బిఆర్ఎస్ పార్టీ పిలుపులో భాగంగా శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాతో పాటు సింగరేణి మండలంలో మొక్కజొన్న కొనుగోళ్లలో తీవ్ర ఆలస్యం జరుగుతుండటంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాల సరైన ఏర్పాటు లేకపోవడం, మద్దతు ధర అందకపోవడంతో



రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పుట్ట నాగేశ్వరరావు, ప్రసాద్,ఉండేటి రామారావు,కొప్పుల రామ కృష్ణ, బైరుమళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర ) : ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఉంటుందని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం డిపో ఎదుట జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సీపీఎం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని అమలు చేయాలి. వారికి రావాల్సిన పీఆర్సీని తక్షణమే ఇవ్వాలన్నారు. ప్రజారవాణా వ్యవస్థ స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనుక ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. ఉద్యోగస్తులు, నిత్యం పనిచేసే కూలీలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన జనానికి సరిపడా బస్సులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కనుక తక్షణమే



ప్రజా రవాణా వ్యవస్థను ఇబ్బంది లేకుండా చర్చలు జరిపి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన అన్నిటిని వర్తింపజేయాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికులు ఉద్యోగాలు పక్కన పెట్టి సకల జనుల సమ్మెలో కీలక పాత్ర పోషించిన వారికి గత ప్రభుత్వంలో కూడా తీవ్ర అన్యాయం జరిగిందని తద్వారా యూనియన్లు రద్దు చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ నియంతృత్వ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో పనిచేస్తుందని విమర్శించారు. సమ్మెలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు ఎవరు కూడా అధైర్య పడకుండా ఆత్మహత్యలకు పాల్పడవద్దని బ్రతికి పోరాడాలని పిలుపునిచ్చారు. కనుక ఆర్టిసి జేఏసీతో చర్చలు జరిపి తక్షణమే సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నరసింహ, బుగ్గరాములు, కిషన్, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష, సీఐటీయూ జిల్లా నాయకులు పోచమని కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు శారద, సత్తన్న, భూషణ్, నాయకులు తులసిగారి నరసింహ, వీరేష్, పురుషోత్తం, ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, కొత్తపల్లి జగన్, కుమార్, మహేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలకు శంభీపూర్‌లో అంకురార్పణ

**జెండా దిమ్మెకు రంగులు వేసి ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అప్పుడే సందడిని సంతరించుకున్నాయి. ఈ నెల 27న జరగనున్న పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని శంభీపూర్ గ్రామంలో వేడుకలకు ఘనంగా అంకురార్పణ జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ స్వయంగా పార్టీ జెండా దిమ్మెకు రంగులు వేసి, ఈ వేడుకలను ఉత్సాహంగా ప్రారంభించారు.

కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామరక్ష: శంభీపూర్ కృష్ణ

ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, పార్టీ జెండా కేవలం రాజకీయ గుర్తు మాత్రమే కాదని, 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఆత్మగౌరవ ప్రతీక అని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలు మరింత ఉత్సాహంతో, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తల్లో నూతనోత్సాహం:

జెండా పండుగను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. తిరిగి అధికారమే లక్ష్యం: క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కృష్ణ సూచించారు. ప్రజా సేవే మార్గం: ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను చాటుతూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ వేడుకల్లో పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు ఉట్ల శ్రీహరి, కుంట్ల నందు, సంగోల్ల తిరుమలేష్, శ్రీశైలం యాదవ్, వినోద్, ప్రభాకర్, ఆకాష్, దుర్గరాజు, నవీన్, అభి, గిరి, ఈశ్వర్, సతీష్, మనోహర్, కిరణ్, పవన్, నితీష్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ మంచినీటి కష్టాలపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పోరు

**- ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేత..సానుకూలంగా స్పందించిన మంత్రి**

**- వెనువెంటనే వాటర్ వర్క్స్ ఎండీతో మాట్లాడి నిధుల విడుదలకు ఆదేశం**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన మంచినీటి సమస్యలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+ఙ) ఇబ్బందులను పరిష్కరించే దిశగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కీలక ముందడుగు వేశారు. శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబును ఆయన నివాసంలో కలిసి నియోజకవర్గంలోని పలు కాలనీల సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని ఆదర్శ్ నగర్, శ్రీ వృద్ధి ఎంక్లేవ్, మెట్కాన్ గూడా విలేజ్, బాలాజీ లేఔట్, శ్రీరామ్ నగర్, సాయి సువిధ అపార్ట్మెంట్స్, హంసరాజ్ ఎన్క్లేవ్, అయ్యప్ప కాలనీ, కైసర్ నగర్, గాలి పోచమ్మ బస్తీ వంటి అనేక ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా: కొత్తగా మంచినీటి కనెక్షన్లు మంజూరు చేయకపోవడం. పాత పైప్‌లైన్లు దెబ్బతినడం వల్ల తక్కువ ఒత్తిడితో (రాశీఘ్రాతీవంంబతీవ) నీరు సరఫరా అవ్వడం. అనేక కాలనీల్లో అస్తవ్యస్తంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ.

వాటర్ వర్క్స్ ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కేటాయించిన సుమారు 50 కోట్ల రూపాయల నిధుల వివరాలను, వాటికి సంబంధించిన రిపోర్టును శ్రీశైలం గౌడ్ మంత్రికి సమర్పించారు. ప్రస్తుతం టెండర్ దశలో ఆగిపోయిన పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. నిలిచిపోయిన పనులకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే టెండర్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడా మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుండే ముందస్తు చర్యలు చేపట్టాలని ఎండిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిసి జనరల్ సెక్రెటరీ జిమ్మీ దేవేందర్, బుచ్చిరెడ్డి, వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు గోపాల్ కృష్ణ, దయాకర్, రాజ్ కుమార్, అంజన్న, శ్రీనివాస్, శ్రీపాదు తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యలపై స్పందించి మంత్రి వద్దకు తీసుకెళ్లిన కూన శ్రీశైలం గౌడ్ పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

చౌటకూర్ ఏప్రిల్ 24( విజన్ ఆంధ్ర) :- చౌటకూరు మండలం శివంపేటలో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేస్తుండడంతో గ్రామంలో సహజ సిద్ధంగా వెలిసిన కొండ లు, గుట్టలు కరిగిపోతున్నాయి. సంగారెడ్డి-నాందేడ్-అకోలా 161 జాతీయ రహదారికి అనుకుని శివంపేట గ్రామం నుంచి మండల కేంద్రం చౌటకూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన వెంచర్లలోని అంతర్గత రహదారుల కావాల్సిన ఎర్ర మట్టిని రాత్రీపగలు అనే తేడా లేకుం డా అక్రమంగా తరలిస్తున్నారు. స్థానికులు అడ్డుకున్నా అక్రమార్కులు ఆగడం లేదు. రెవెన్యూ, పోలీసు అధికారులకు నెలనెలా మామూళ్లు ఇచ్చి దందా నడిపిస్తున్నామని చెబుతున్నారు. జేసీబీల సహాయంతో భారీ టిప్పర్లు, ట్రాక్టర్లలో మట్టిని ఒకచోట డంప్ చేస్తున్నారు. డంప్ చేసిన అనంతరం అక్కడి నుంచి వెంచర్ల నిర్వాహకులతో బేరం కుదుర్చుకుని మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ. 5వేల నుంచి రూ.7 వేల వరకు, ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 3వేల నుంచి రూ.4వేల వరకు మట్టిని విక్రయిస్తున్నారు. శివంపేట గ్రామ శివారులో గల కంకర మిషన్ ప్రాంతంతో పాటుగా వీర హనుమాన్ ఆలయ ప్రాంతం లో ఉన్న కొండలు, గుట్టలను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. స్థానికులు అడ్డుకుంటే వారితో దురుసుగా ప్రవర్తిస్తూ దాడులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నా యి. కొండలు, గుట్టల నుంచి తవ్విని మట్టిన తమ కు అనువైన ప్రదేశంతో పాటుగా గ్రామ శివారులో ఈజీఎస్ నిధులతో నిర్మించిన క్రీడా ప్రాంగణంలో నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి వెంచర్లకు, సంగారెడ్డి, జోగిపేట తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ మట్టి దందాపై సంబంధిత అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కఠిన చర్యలు తీసుకుంటాం.. అక్రమంగా మట్టిని తరలించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో అనుమతులు లేకుండా కొండలు, గుట్టల ను తవ్వితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. మండలంలో ఎక్కడైనా అక్రమంగా మట్టి ని తరలిస్తే ఫిర్యాదు చేయాలి. అనుమతులు లేకుండా వెంచర్లకు మట్టిని తరలిస్తూ పట్టుబడితే ఆ వాహనాలను సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తాం.

# ఆర్టీసీ సమ్మె సెగ: జీడిమెట్లలో కదిలిన కార్మిక లోకం!

**-షాపూర్ నగర్ నుంచి డిపో వరకు భారీ ర్యాలీ..**

**సీఐటీయూ, ఏఐటీయూసీ శ్రేణుల గర్జన**

**-32 డిమాండ్లను పరిష్కరించాల్సిందే.. విలీనంపై కాలయాపన వద్దు: నేతల డిమాండ్**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర):న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరింది. ఈ ఉద్యమానికి మద్దతుగా శుక్రవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో కార్మిక సంఘాలు ఉవ్వెత్తున ఎగిశాయి. సీఐటీయూ (జఖఖ), ఏఐటీయూసీ (ూఖఖజ) ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి జీడిమెట్ల డిపో వరకు నిర్వహించిన భారీ ర్యాలీతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి.

హామీలు ఏమయ్యాయి? ప్రభుత్వాన్ని నిలదీసిన నేతలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించడం దారుణమన్నారు.

ర్యాలీలో ప్రధాన డిమాండ్లు తెరపైకి తెచ్చారు:




ప్రభుత్వంలో విలీనం: ఆర్టీసీని తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. బకాయిల చెల్లింపు: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రావాల్సిన సుమారు రూ. 400 కోట్ల రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం తక్షణమే విడుదల విడుదల చేయాలని తెలిపారు. ఐఏఎస్ కమిటీ నాన్చుడు ధోరణి: సమ్మెను నీరుగార్చేందుకే ప్రభుత్వం ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి 4 వారాల గడువు కోరుతోందని, ఇది కాలయాపన తప్ప మరొకటి కాదని విమర్శించారు.

నియామకాలు ఉ భద్రత: ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ పోస్టులను భర్తీ చేసి ప్రస్తుత కార్మికులపై ఉన్న పనిభారాన్ని తగ్గించాలి

ప్రైవేటీకరణ కుట్రలను అడ్డుకుంటాం!

అద్దె బస్సుల పేరుతో సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయని నేతలు ఆరోపించారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు వ్యక్తుల ద్వారా కాకుండా, ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి శ్రమ దోపిడీకి గురవుతున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని స్పష్టం చేశారు.

ప్రయాణికుల ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత

రాష్ట్రవ్యాప్తంగా 39 వేల మంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె వల్ల లక్షలాది మంది ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, ఇప్పటికైనా మొండివైఖరి వీడి జేఏసీ (జీూజ) నాయకులతో చర్చలు జరపాలని వారు హెచ్చరించారు. ఈ భారీ బహిరంగ నిరసనలో సీఐటీయూ నాయకులు పసుల అంజయ్య, టీవీఎస్ రమణ, ఏఐటీయూసీ నాయకులు ఉమా మహేష్, స్వామి, హరినాథ్, నరసింహారెడ్డి, కే శీను, ఆంజనేయులు, మల్లారెడ్డి, శ్రీశైలం మరియు జీడిమెట్ల డిపో జేఏసీ నాయకులు రాజు, గోవర్ధన్, గీత, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడలో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

- స్థానిక సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం



నందిగామ:ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర న్యూస్): నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సర్పంచ్ గొల్లపల్లి అశోక్ గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యలు,భవిష్యత్ ప్రణాళికలపై చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వడ్డే యాదగిరి, గ్రామ కార్యదర్శి రామకృష్ణ పాల్గొని పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామాభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు.గ్రామంలో పారిశుధ్యం,తాగునీరు,రహదారులు,సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వెల్లడించగా, అధికారులు వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామంలో ప్రజాస్వామ్య భావనను బలపరిచే దిశగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు గుండాల శ్రీనివాస్,మొగిలిగిద్ద మీనా,అశోక్, తీగపూర్ సునీత,రాజు,ఎర్రమోల జగన్, గుండాల మనీలా,రవి,చిర్ర నరసింహులు మాజీ ప్రజాప్రతినిధులు,అంగన్వాడి ఉపాధ్యక్షురాలు మన్నెమ్మ,గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# చలివేంద్ర కేంద్రం ఏర్పాటు

దుద్యాల్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర ):దుద్యాల మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో ఆంజనేయ దేవస్థానం దగ్గర గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్ చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మోహన్, సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ అనంతమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ బారాస యువజన అధ్యక్షుడు సురేష్ వార్డు మెంబర్లు విష్ణువర్ధన్ రెడ్డి మాదారప్ప,శ్రీనివాస్, రామాంజనేయులు, గ్రామంలోని యువకులు పెద్దలు పాల్గొనడం జరిగింది



# పేదలకు అండగా 'ముఖ్యమంత్రి సహాయనిధి'

**- లబ్ధిదారులకు రూ. 2.40 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ఒక వరమని, నిరుపేదల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆయన తన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని పలు అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన దశరథ్, గువ్వల నీల, ఆస్మా బేగం, మణికంఠలకు ప్రభుత్వం నుండి మొత్తం రూ. 2,40,000 (రెండు లక్షల నలభై వేలు) విలువైన సహాయనిధి మంజూరైంది. ఈ చెక్కులను కూన శ్రీనివాస్ గౌడ్ లబ్ధిదారులకు అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజాపాలనతో ప్రతి ఇంటికీ సంక్షేమం

ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: అండగా నిలుస్తున్న ప్రభుత్వం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, మధ్యతరగతి, నిరుపేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా పని చేస్తోంది. సీఎంఆర్ఎఫ్ వినియోగం: ఎవరైనా అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న వారు, దానికి సంబంధించిన రసీదులను తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కృతజ్ఞతలు: నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. నిరుపేదల కళ్లలో ఆనందం చూడటమే మా లక్ష్యం అని కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం, పూలమ్మ, నర్సింగరావు, కృష్ణ యాదవ్, మహంకాళి మురళి, నందికంటి శ్రావణ్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు అండగా నిలిచిన ప్రభుత్వానికి, చొరవ చూపిన కూన శ్రీనివాస్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు చేసి రైతు లను ఆదుకోవాలన్న సర్పంచ్ గూగులోతు శ్రీను

కల్లూరు,ఏప్రిల్24(విజన్ ఆంధ్ర) మండల పరిధిలో గోకవరం గ్రామం పంచాయితీ లో గత 20 రోజుల క్రితం వరి పంటలు కోసి ఆ ధాన్యాన్ని యార్డ్ లలో ఆరాబోసిన రైతులు యార్డలు ప్రారంభించినా ఇప్పటి వరకు ఒక్క ధాన్యం గింజా కొనలేదు అని రైతు పెట్టుబడులు కు వడ్డీలు పెరుగుతున్నాయి కానీ దాన్యం కొనుగోలు చెయ్యడం లేదు అని అధికారులు కనీసం పట్టించు కోవడం లేదు అని రైతుల తో కలిసి దీక్ష చెప్పట్టిన సర్పంచ్ గుగులోత్ శ్రీను.

గుగులోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ , వరి కోతలు ముగించుకొని రైతుల ధాన్యం యార్డ్ లలోకి వచ్చి సుమారుగా 20 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క గింజా ధాన్యం కొనుగోలు చెయ్యలేదు అని పండించిన ధాన్యాని ఆరబెట్టి 20 రోజులు గడుస్తున్నయి ధాన్యం పూర్తిగా బాయిల్డ్ అయినా అధికారులు గాని, ఏవో గాని,ధాన్యం కొనుగోలు కి సంబందించిన అధికారులు గాని ఎవరు పట్టించుకోవట్లేదు, రైతులు బాధలు ఎవరికి పట్టావని, వడ్లు అరబోయడానికి అద్దెకి తెచ్చిన పట్టాలకు అద్దె కట్టే పరిస్థితిలలో రైతులు లేరుని గ్రామ సర్పంచ్ గుగులోత్ శ్రీను రైతులకు న్యాయం చేయాలని సొసైటీ యార్డ్ వద్ద నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.రైతులకు న్యాయం చేసే వరకు మా పోరాటం ఆగదని,ధాన్యం కొనుగోలుకు సంబంధిత అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి

ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చెయ్యాలని లేని పక్షాన రైతుల కోసం పోరాటం చేస్తామని, ధాన్యం కొనుగోలు చేసేంతవరకు నిరాహార దీక్ష చేస్తామని సొసైటీ యార్డ్ వద్ద బైటాయించారు.ఈ కార్యక్రమం లో యార్డ్ పరిధిలో రైతులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయి

**-ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**-అబద్ధపు పునాదులపై వెలిసిన కాంగ్రెస్ పాలన**

**-ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య ప్రభుత్వ హత్యే!**

**-మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్ల దోపిడీ.. కార్మికులపై కనికరం లేదా?**

**-జీడిమెట్ల డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల ధర్నాకు బీఆర్ఎస్ సంఘీభావం**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, అనాలోచిత నిర్ణయాలు, అనుభవరాహిత్యం వల్ల రాష్ట్రంలో పాలన కుంటుపడిందని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మండిపడ్డారు. శుక్రవారం జీడిమెట్ల బస్ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన హాజరై తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మొండి వైఖరి వల్ల మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.



విలీన ప్రక్రియను అటకెక్కించారు!

అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు అత్యంత న్యాయమైనవని పేర్కొన్నారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేశారు. కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ఆ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల జీవితాలతో ఆడుకుంటోంది" అని ధ్వజమెత్తారు. గతంలో డీజిల్ పై జీఎస్టీ ఎత్తివేస్తే ఆర్టీసీకి 700 కోట్ల లాభం వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు.

ప్రజల సొమ్ముతో ఢిల్లీ యాత్రలు – విలాసాలు

రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని వివేకానంద్ ఆవేదన వ్యక్తం చేశారు. "బకాయిలు అడిగితే తనను కోసుకున్నా రూపాయి లేదని చెప్పే ముఖ్యమంత్రి, లేని నగరాన్ని సృష్టించేందుకు వేల కోట్లు, మూసీ ప్రక్షాళన పేరిట 1.50 లక్షల కోట్లు ఎక్కడ నుండి తెస్తున్నారు?" అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తన పదవిని కాపాడుకునేందుకు ఇప్పటికే 70 సార్లు ఢిల్లీకి మూటలు మోశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతులు, కార్మికులు అల్లాడుతుంటే.. సీఎం మాత్రం మిస్ యూనివర్స్ పోటీలు, మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ల పేరుతో వందల కోట్లు వృధా చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోనే అత్యంత విఫలమైన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అపఖ్యాతి పాలయ్యారని విమర్శించారు.

బీఆర్ఎస్ పోరాటం ఆగేది లేదు

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ విశ్రమించదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, జగన్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పెద్ద సంఖ్యలో కార్మికులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతుల అగ చాట్లు



బాల్కొండ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 24:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలోని అనేక గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కడ్తా పేరుతో ఒక్కో వడ్ల సంచికి 2 నుండి 3 కిలోలు నొక్కేస్తున్నారని ఉమ్మడి జిల్లా రైతు సంఘాల వారూ ఆవేదన వ్యక్తం చేసారు.నియోజక వర్గశీ లో ప్రతి వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కుప్పలు కుప్పలుగా పేరుకు పోతు న్నాయి, వడ్లను కొనడానికి కోపరేటివ్ సంఘాల అధికారులు కొనుగోలు కేంద్రం సిబ్బంది కడ్తా తాల పేరుతో ఒక వడ్ల సంచికి ఒకటి నుండి మూడు కిలోల వరకు కడతాల పేరుతో దోపిడీ చేస్తున్నారు ఇదిలా ఉండగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులతో సన్న వడ్లు వద్దు" దొడ్డు వడ్లు తేవాలని కోరితే దొడ్డు వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుక వెళ్లగా తీసుకు వెళ్లగా దొడ్డ వడ్లలో తేమా ఉందని కొనుగోలు చేయ కుండా నిలిపివేస్తున్నారు సన్నబడ్లు తీసుకు వెళితే ఒక బ్యాగు సంచికి కడ్తా పేరుతో రెండు కిలోల కడతా ఇస్తేనే కొనుగోలు చేస్తామని భేరసారాలు చేయడంతో రైతులు తమ వడ్లని కుప్పలుగా పోసి రెండు నెలలైనా ఇంతవరకు వడ్లను కొనుగోలు చేయడం లేదని రైతులు ఆందోళనలో ఉన్నారు ఒకవేళ వర్షం పడితే తమ పరిస్థితి ఏమిటని రైతులు కొనుగోలు కేంద్రాల విహాహకుల్ని ప్రశ్నిస్తున్నారు కడ్తా ఎక్కువ ఇస్తే వడ్లను కుంటామని నిర్వాహకులు ముఖం మీదే అనడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు.జిల్లా యంత్రాంగం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొంటున్నామని చెప్పుతున్న వాస్తవానికి వడ్ల కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు చేస్తున్న జాప్యానికి పొంతన కుదరటం లేదు.

# ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమే

## - ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



నందిగామ:ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర న్యూస్): తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం,ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని వేతన సవరణ మరియు ఉద్యోగ భద్రత వంటి ప్రధాన డిమాండ్లతో నిరవధిక సమ్మెకు దిగారని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో వరంగల్ జిల్లా,నర్సంపేటలో శంకర్ గౌడ్ గారు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని శంకర్ గౌడ్ గారి మృతికి ప్రభుత్వమే కారణమని ఉమ్మడిపాలమూరు రెడ్డి అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలని మరణించిన శంకర్ గౌడ్ గారి మృతి చెట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.

# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మబలిదానం.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట!

## శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి: బీజేపీ డిమాండ్




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. హక్కుల సాధన కోసం సామాన్య కార్మికుడు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఇది సమాజానికి తీరని లోటని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వాల మొండి వైఖరి వల్లే ఇలాంటి విషాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు.

గత పాలకుల బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తూ, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

"కార్మికుల పట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య ధోరణిని మేం తీవ్రంగా హెచ్చరిస్తున్నాం. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజల తీర్పు చాలా తీవ్రంగా ఉంటుంది అని"నల్ల జై శంకర్ గౌడ్ హెచ్చరించారు.

బీజేపీ ప్రధాన డిమాండ్లు:

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన అంశాలను ఉంచారు:

1.ఆర్థిక సాయం: శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణమే రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు.

2.ఉద్యోగ భద్రత: కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. 3.పూర్తి బాధ్యత: ఆ కుటుంబ బాధ్యతలను ప్రభుత్వం పూర్తిగా స్వీకరించాలి.

ప్రజాస్వామ్యానికి విరుద్ధం..

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం ప్రభుత్వం తక్షణమే ఆపాలని హితవు పలికారు. బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్మికుల హక్కుల కోసం తమ పోరాటం ఆగదని జై శంకర్ గౌడ్ స్పష్టం చేశారు.

# రెడ్లరేపాక పీహెచ్ సి ఆధ్వర్యంలో బీపీ షుగర్ పరీక్షలు

యాదాద్రి ఏప్రిల్ 24 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెడ్లరేపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ తేజస్విని బిపి (రక్తపోటు) షుగర్ (డయాబెటిస్) పరీక్షలు శుక్రవారం ఉచితంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ సిడి సర్వే నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ నియంత్రణలో భాగంగా బీపీ షుగర్ వ్యాధులపై ప్రత్యేక సర్వేలు. క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ పరీక్షలను ప్రతి 3 నెలలకు ఒకసారి చేసుకోవడం ద్వారా వ్యాధుల తీవ్రతను తగ్గించవచ్చునని ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా గుండె జబ్బులు కిడ్నీ వ్యాధులు వంటి తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు అన్నారు పరీక్షల తర్వాత అవసరమైన మందులను కూడా ప్రభుత్వ కేంద్రాల ద్వారా ఉచితంగా పొందవచ్చు అన్నారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఆశా కార్యకర్తను సంప్రదించి ఈ పరీక్షల గురించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాపోలు గోపి ఉపసర్పంచ్ రావుల ధనమ్మ పద్మా రెడ్డి పంచాయతీ కార్యదర్శి అపర్ణ వార్డు మెంబర్లు కోనపూరి శ్రీశైలం బాలగోని నరసింహ రాపోలు మల్లేశం శ్యామల పాపయ్య సెకండ్ ఏఎన్ఎం ఊదరి లక్ష్మి ఆశా కార్యకర్తలు ఫాలోజు సంతోష కందుల ఊర్మిళ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి సి.హెచ్.పి నుండి బొగ్గు రవాణాకు తగు ఏర్పాట్లు




సింగరేణి భవన్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) ఏడాదికి కోటి టన్నులకు పైగా బొగ్గు రవాణా జరుపుతున్న జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో సాంకేతిక సమస్యలను అధిగమించి ఈ ప్లాంటు నుండి పూర్తి స్థాయిలో బొగ్గు రవాణా జరిగే విధంగా చూడాలని,సగటున రోజుకు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు.అలాగే ఒడిశా లోని నైనీ బ్లాక్ నుండి ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని,అలాగే బొగ్గు రవాణాలో తలెత్తిన అవరోధాలను అధిగమించాలని,స్థానిక ప్రభుత్వ అధికారులు,ప్రజల సహకారంతో లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన ఈ రెండు కీలక అంశాల పైన ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. సత్తుపల్లి ఏరియా నుంచి ప్రతీ రోజు సుమారు 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉంటుందని,కోల్ బంకర్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించుకొని ఏరియా నుంచి బొగ్గు రవాణాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆయన తెలిపారు.సత్తుపల్లి ఏరియాలో గల జేవీఆర్-2 ఓపెన్ కాస్ట్ గని నుండి ఈ ఆర్థిక సంవత్సరం

11 మిలియన్ టన్నుల బొగ్గును,కిష్టారం ఓపెన్ కాస్ట్ గని నుండి 24 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని,సగటున రోజుకు సుమారు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు జేవీఆర్ సి.హెచ్.పి నుండి వినియోగదారులకు రవాణా జరపాల్సిన అవసరం ఉంటుందని,కనుక సి.హెచ్.పి ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి తగు చర్యలను చేపట్టాలని ఛైర్మన్ ఆదేశించారు.ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సి.హెచ్.పి సంపూర్ణ వినియోగానికి చేపడుతున్న చర్యలను వివరించారు.కాగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకుకు ఈ ఏడాది 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించామని,బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా సమర్థంగా జరపాలన్నారు.అక్కడ కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తవడానికి కొంత సమయం పడుతుంది కాబట్టి ఈలోపు సమీపంలోని రైల్వే సైడింగులకు రోడ్డు మార్గం ద్వారా బొగ్గును రవాణా చేయాలని ఈ విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులు,స్థానిక ప్రజల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు.నైనీ బొగ్గు బ్లాక్ నుండి సమీపంలోని రైల్వే సైడింగుల వరకు బొగ్గు రవాణా జరపడానికి తీసుకుంటున్న చర్యలను జనరల్ మేనేజర్ బైద్య వివరించారు.అలాగే ఈ గనిలో పనిచేయడానికి కావలసిన అధికారులు, కార్మికులు, సూపర్వైజర్ సిబ్బంది అవసరాన్ని కూడా ఆయన ఛైర్మన్ కు నివేదించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్)ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్)కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి. వెంకన్న,జనరల్ మేనేజర్(మార్కెటింగ్ కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీల సంక్షేమానికి చర్యలు

## -- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల్లో కూలీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.

శుక్రవారం భీమిని మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, ఎంపీడీఓ గంగామోహన్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కూలీలు ఉదయం 6 గంటలకు పనులు ప్రారంభించి, 11 గంటలలోపు ముగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. కూలీల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

గ్రామాల్లో రహదారులు, వ్యక్తిగత పనులు నిబంధనల ప్రకారం మంజూరు చేస్తామని, కూలీలు 100 రోజుల ఉపాధిని పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల ఉపాధి కల్పించడంతో పాటు అవసరమున్న వారికి ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, ఫార్మ్ పాండ్లు, చెరువుల పనులు మంజూరు చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా పనుల్లో ప్రతిభ చూపిన భీమిని, బిట్టూరుపల్లి, చిన్న గుడిపేట క్షేత్ర సహాయకులు లీలావతి, సాయిరాం, సత్యనారాయణలను శాలువాలతో సత్కరించి నగదు బహుమతులు అందజేశారు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల పరిశీలన... శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు..

బోధన్,ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) : అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయం కోసం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ ప్రాంతంలో ఎంపిక చేసిన స్థలాన్ని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల నిర్మాణానికి ఈ స్థలాన్ని ఖరారు చేసినందున, శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే పనులు ప్రారంభించి, నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే మంజూరీ తెలుపబడిన బోధన్ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీ.ఈ రాందాస్, తహసీల్దార్ విఠల్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రాణాలు కాదు.. పరిష్కారం కావాలి

**-ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే తెలంగాణ ప్రభుత్వం స్పందించాలి.**

**-సమ్మెకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సంపూర్ణ మద్దతు.**

**-ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా.**



కొత్తగూడెం ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) : సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడటం అత్యంత బాధాకరం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కొత్తగూడెం బస్టాండ్ ఎదుట రెండోవరోజు చేస్తున్న శాంతియుత ధర్నాలో ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని గత రెండు రోజులుగా డిపో ఎదుట నిలబడి శాంతియుతంగా పోరాటం చేస్తున్నారు వీరి పోరాటానికి మద్దతుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె చేస్తున్నటువంటి ఆర్టీసీ కార్మికులు మనోవేదనకు గురై మనస్తాపం చెందుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఆలోచించి త్వరితగతిన వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో గొప్ప పోరాటాలు చూసామని,తెలంగాణ పోరాటాలతో సాధించుకున్నది అంతే కాని తిరిగి సమస్యలతో ఆత్మబలిదానాల కోసం కాదు అని పేర్కొన్నారు. కార్మిక సోదరులారా దయచేసి ఏ ఒక్కరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి 12 ఏరియాలో ఆర్టీసీ కార్మికులకు నిలుస్తామని,ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి,బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,నాయకులు కత్తెర్ల రాములు,గాంధీ,మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

**-రేవంత్ రెడ్డి ఏడవ హామీ ఏమైంది**

**-ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర చేస్తున్న ప్రభుత్వం**

**-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర) ఆర్టీసీ కార్మికుల సమ్మె ఒక సామాన్య నిరసన నుంచి భావోద్వేగ స్థాయికి చేరి ప్రాణనష్టం దాకా వెళ్లడం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోందని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యగా పరిగణించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని దాదాపు 41 రోజుల క్రితం కార్మిక సంఘాలు ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడ వల్లే శంకర్ గౌడ్ ఆత్మహత్యకు ఒడిగట్టాడని,రేవంత్ రెడ్డి ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలు కాకుండా ఏడవ హామీ ప్రజాస్వామ్యం అని ఎవరైనా నిరసన తెలిపే స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రకటించి అందుకు విరుద్ధంగా నేడు సమ్మెను అణచివేసే కుట్రలు చేస్తున్నాడని విమర్శించాడు. ఆర్టీసీ కార్మికులు చేపట్టే ప్రతీ నిరసన కార్యక్రమం వెనక జై భీమ్ రావ్ భారత్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటారని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు చట్టబద్ధమైన పోరాట పందాలు కొనసాగిద్దామని ఎవరూ క్షణికావేశానికి గురై ఆత్మహత్యయత్నాలకు పాల్పడ వద్దని విజ్ఞప్తి చేశారు. మృతి చెందిన శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఐదు కోట్ల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆకుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా మొండి ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించకుండా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,జిల్లా కార్యదర్శి చెనిగరపు నిరంజన్ కుమార్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**డ్రైవర్ శంకర్ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి... సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన పి వై యల్**

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 24 ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, సమ్మెను విరమించేలా చర్యలు ప్రారంభించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై యల్) డిమాండ్ చేసింది. టేకులపల్లిలో జరిగిన పివైయల్ జిల్లా కమిటీ సమావేశంలో ఈ మేరకు నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా పివైయల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పర్శిక రవి, జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ చింత నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వాంకుడోతూ మోతిలాల్ మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. 2021 నుంచి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నారని, ఈ పోరాటానికి ప్రజలు, ప్రయాణికులు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఆర్టీసీ ఆస్తులను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా, ప్రైవేటు డ్రైవర్లు బస్సులు నడపడానికి రావద్దని, ఆర్టీసీ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల వరంగల్ జిల్లా నర్సంపేట డిపోలో మరణించిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యల వంటి తీవ్రమైన చర్యలకు పాల్పడవద్దని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని నాయకులు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పివైయల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పివైయల్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నోముల భానుచందర్, జిల్లా నాయకులు అటికం శేఖర్, జోగా కృష్ణ, సాధనపల్లి రవి, ముసలి సతీష్, కోడెం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల మౌన ప్రదర్శన...
### డ్రైవర్ శంకర్ గౌడ్ కు ఘన నివాళి...



బోధన్, ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన సమ్మె నేటికీ మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోధన్ డిపో కార్మికులు వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మౌన ప్రదర్శన నిర్వహించారు. నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని, ఎటువంటి నినాదాలు చేయకుండా మౌనంగా ప్రదర్శన నిర్వహించడం ద్వారా కార్మికుల ఆవేదనను చాటిచెప్పారు. ఈ మౌన ప్రదర్శనలో భాగంగా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ అకాల మరణం పట్ల కార్మికులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి

ఘనంగా నివాళులర్పించారు. శంకర్ గౌడ్ మరణం ఆర్టీసీ కుటుంబానికి తీరని లోటని వాపోయారు. సమ్మె ఆశయ సాధన కోసం ప్రతి కార్మికుడు ఐక్యంగా పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి, ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిపో జేఏసీ నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు

## బుచ్చయ్యపల్లి ఫ్యాక్స్ సెంటర్ కోసం వినతి



బెల్లంపల్లి ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో గ్రామస్తులు, రైతులు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు . ముఖ్యంగా వడ్లు అమ్ముకునే విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు మాట్లాడుతూ, సమీపంలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల వడ్లు అమ్మడం కష్టంగా మారిందని, మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. దీంతో తమకు సరైన ధర దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా బుచ్చయ్యపల్లి గ్రామంలో పాక్స్ (గాౣజూ) సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మహేశ్వర్, ఉప సర్పంచ్ జక్కుల పవన్ కళ్యాణ్ లకు వినతిపత్రం అందచేశారు.

## తండ్రి జ్ఞాపకాలను మరువలేము –హర్షవర్ధన్ రెడ్డి



అనంతపురం ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): ఎపిఎస్ఆర్ టీసి డ్రైవర్ క్రీ.శే. పోరెడ్డి విశ్వనాథరెడ్డి (54) ఆకస్మాతగా మరణించిన సందర్బంగా అయన వైకుంఠ సమరాధన మృతుని స్వగ్రామమైన ఎన్ పి కుంట మండలం గోవిదరాజు పల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు నడుమ వైకుంఠ సమరాధన ను నిర్వహించారు. ఈ సందర్బంగా పోరెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి గారైన క్రీ.శే పోరెడ్డి విశ్వనాథరెడ్డి (54) మా నుంచి దూరమై దాదాపు పది రోజులు కావస్తున్నప్పటికి వారి నాన్న తీపి జ్ఞాపకాలను నెమరువెసుకుంటూ తీవ్ర బావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. కాగా విశ్వనాథ్ రెడ్డికి అయన విధులు నివర్తించే చోట వారి గ్రామంలోను మంచివ్యక్తిగాను మంచి మిత్రునిగాను మంచి పేరుంది. అయన మామధ్యన లేకపోవడం చాలా బాధాకరమన్నారు.

# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

### ప్రశంసించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



?చర్ల, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) : స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు.
?భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ల్యాబ్‌ను ప్రారంభించారు.
?రిబ్బన్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించారు.
?డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.
?కంప్యూటర్ శిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని ఎమ్మెల్యే అన్నారు.?పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి. ఎన్. కుమార్ సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.?మారుమూల ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడం అభినందనీయమని అన్నారు.
?డాక్టర్ కుమార్ చేస్తున్న ఉచిత వైద్య సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు.
?పాఠశాలలో ఇటువంటి ఆధునిక వసతులు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ?ప్రిన్సిపల్ జి. వర్మ రాజు, వైస్ ప్రిన్సిపల్ నరసింహారావు ఎమ్మెల్యేను సత్కరించారు.?ఉపాధ్యాయ బృందం అతిథులకు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేశారు.
?విద్యార్థులు కొత్త కంప్యూటర్ ల్యాబ్ పట్ల ఉత్సాహం ప్రదర్శించారు.
?విద్యా ప్రమాణాల పెంపునకు ఈ ల్యాబ్ దోహదపడుతుందని యాజమాన్యం తెలియజేశారు,
?ఈ కార్యక్రమం చర్ల మండలంలో విద్యాభివృద్ధికి ఒక చిహ్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని లోపించకుండా జాగ్రత్తలు పాటించాలి

### ముధోల్ సీడీపీవో సరోజని



ముధోల్: 24ఏప్రిల్:విజన్ ఆంధ్ర : పోషకాహారాన్ని లోపించకుండా జాగ్రత్తలు పాటించాలని ముధోల్ సీడీపీవో సరోజని అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషన్ పక్వాడ(పోషన్ అభియాన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లల పోషణ అనీమియా నియంత్రణ ఆరోగ్యకరమైన అంశాలను వారి దృష్టికి సారించాలన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు వివిధ రకాల పోషకాహారాలపై వివరించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో గర్భిణుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత పై వివరించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు సలహాలు సూచనలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఉమా,మీనా, నికిత, సలోక్య, పోషన్ అభియాన్ బీ సి రోజా, యూడీసీ విజయ్ కుమార్,నాలుగు మండలాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణన ప్రక్రియపై అవగాహన



యాదాద్రి ఏప్రిల్ 204 వలిగొండ (విజన్ ఆంధ్ర) స్వీయ జనగణన ప్రక్రియలో భాగంగా విస్తృత అవగాహన కల్పించేందుకు వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం జరిగింది ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.జలేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2027 జనగణన ప్రక్రియలో స్వీయ గణన విధానం అత్యంత కీలకమని, ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను సరైన విధంగా నమోదు చేసుకోవడం ద్వారా ఖచ్చితమైన గణాంకాలు సేకరించబడతాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ దశరథ నాయక్ మాట్లాడుతూ, జనగణనలో పొందిన సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు మూలస్తంభమని, ప్రతి కుటుంబం తమ వివరాలను సమగ్రంగా అందించాలని సూచించారు. మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రటరీలు ప్రజలకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని, అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వీయ గణన ప్రక్రియపై వివరణాత్మక చర్చ జరిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## పోషకాహారాన్ని లోపించకుండా జాగ్రత్తలు పాటించాలి

### ముధోల్ సీడీపీవో సరోజని

ముధోల్: 24ఏప్రిల్:విజన్ ఆంధ్ర : పోషకాహారాన్ని లోపించకుండా జాగ్రత్తలు పాటించాలని ముధోల్ సీడీపీవో సరోజని అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషన్ పక్వాడ(పోషన్ అభియాన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లల పోషణ అనీమియా నియంత్రణ ఆరోగ్యకరమైన అంశాలను వారి దృష్టికి సారించాలన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు వివిధ రకాల పోషకాహారాలపై వివరించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో గర్భిణుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత పై వివరించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు సలహాలు సూచనలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఉమా,మీనా, నికిత, సలోక్య, పోషన్ అభియాన్ బీ సి రోజా, యూడీసీ విజయ్ కుమార్,నాలుగు మండలాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# 30న ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ ను విజయవంతం చేయాలి

## - జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి

కడప,ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): ఈ నెల 30వ తేదీన కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిసరాల్లోని అదీప్ ల్యాబొరేటరీ యూనిట్ లో నిర్వహిస్తున్న ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా విపత్తుల నిర్వహణపై సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి డిఆర్వో మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ కడప జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల నిర్వహణ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ నెల 30వ తేదీన ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించ బనున్నట్లు తెలిపారు.

ఈ మాక్ డ్రిల్ ప్రక్రియ.. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్డీఎంఏ) మార్గదర్శకాల ప్రకారం నిర్వహించ బడుతుందన్నారు. జిల్లాలోని కొప్పర్తి పరిశ్రమల ప్రాంతంలో ఉన్న అదీప్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సమీపంలోని పరిశ్రమల భాగస్వామ్యంతో



ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు. ఈ మాక్ డ్రిల్ ప్రక్రియలో భాగంగా అగ్ని ప్రమాదం, ప్రమాదకర రసాయనాల లీకేజీ వంటి అత్యవసర పరిస్థితులను మోడల్ రూపంలో ప్రదర్శించి, సంబంధిత విభాగాల సమన్వయాన్ని పరీక్షించనున్నారన్నారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పరిశ్రమల ప్రతినిధులు కలిసి స్పందన చర్యలను అమలు చేస్తున్నారన్నారు. ఈ మాక్ డ్రిల్ పూర్తిగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగమే అని ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ విన్యాసానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, ఇండస్ట్రీస్ ఇన్స్పెక్టర్ చీఫ్ చిన్నారావ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇండస్ట్రీస్, విద్యుత్, ఫైర్, ఆర్టీవో, వ్యవసాయ అనుబంధ శాఖలు తదితరులు పాల్గొన్నారు.



# పొద్దు తిరుగుడు పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు పంట పండించిన రైతులు గత పది రోజుల నుండి కొనుగోలు చేయడంలేదని కొనడం బంద్ పెట్టడం వల్ల తీవ్ర రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకవైపు వరికి బదులు, ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ప్రభుత్వం చెబుతూ కొనుగోలు మాత్రం చేయడం లేదన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో శుక్రవారం మార్కెట్ సెక్రటరీని అడిగితే కేంద్రం తనవాట కొనుక్కున్నదని, రాష్ట్ర ప్రభుత్వం పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ విషయం మాట్లాడటం లేదని తెలియజేశారన్నారు.

అందుకోసమే కొనుగోలు చేయట్లేదని సమాధానం ఇచ్చారని, ఇట్టి విషయంలో బీఎస్పీ పార్టీ తరుపున స్థానిక ఆర్డిఒ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఒకవైపు అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మంత్రి కార్యాలయం పక్కనే రైతులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని బిఎస్పీ పార్టీ పక్షాన ప్రశ్నించారు. రేపటిలోపు పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేయకపోతే బిఎస్పి పక్షాన ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# చౌటకూర్ మండలంలోని ఎమ్ఎన్ఆర్ గ్రామ హాస్పిటల్ ఆరోగ్య క్యాంపు

## - ప్రజలకు పెద్ద ఉచిత ఉపశమనం

చౌటకూర్ ఏప్రిల్ 24( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలోని ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్ శుక్రవారం ఉచిత ఆరోగ్య పరీక్షల క్యాంపును నిర్వహించింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన స్థానికులకు డాక్టర్లు విస్తృత ఆరోగ్య పరీక్షలు. గ్రామ సర్పంచ్ పార్కలం రామ్ రెడ్డి క్యాంపును ఆధ్వర్యపరిచి ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత అందుబాటులో ఉంది. క్యాంపులో గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, వార్డు సభ్యులు చక్రపాణి, అశోక్, ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్‌లు, సిబ్బంది, నర్సులు పనిచేస్తున్నారు. రక్తపరీక్షలు, బీపీ చెకప్‌లు, మధుమేహ పరీక్షలు, ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలపై సమగ్ర పరీక్షలు జరిగాయి. గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై, ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకుని భవిష్యత్‌లో జాగ్రత్తలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల దగ్గరకు తీసుకురావడంలో మైలురాయిగా నిలిచింది. స్థానికులు హాస్పిటల్ నిర్వాహకులు, పంచాయతీ నాయకులపై కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్యాంపులు క్రమం తప్పకుండా నిర్వహించే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ బలోపేతమవుతుందని సర్పంచ్ అభిప్రాయపడ్డారు.



# కబ్జా చెరలో ఫీర్జాదిగూడ పెద్ద చెరువు

బోడుప్పల్,ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : చెరువు కనిపిస్తే చాలు.. చెరపట్టేస్తాం.. హైడ్రా కాదు.. ఎవరెన్ని హెచ్చరికలు జారీ చేసినా మా తీరు మారదూ.. మా కబ్జా ఆగదు అన్న చందంగా ఉంది కబ్జారాయుళ్ల తీరు. నిత్యం కబ్జాలను కూల్చివేస్తూ.. ఆక్రమణదారుల బరతం పడుతున్న హైడ్రా చర్యలను మచ్చుకైనా పట్టించుకోక పోవడం చూస్తుంటేనే ఆక్రమణదారుల బరితెగింపు ఏ విధంగా ఉందో అవగతం చేసుకోవచ్చు. ప్రస్తుతం పీర్జాదిగూడ పెద్దచెరువు పరిస్థితి ఇలాగే తయారైంది. శంకరనగర్ కేంద్రంగా చెరువును మట్టితో పూడ్చివేస్తున్నారు కబ్జాదారులు. దీంతో చెరువు శిఖం కుచించుకుపోయింది. ఒకప్పుడు వలస పక్షులతో కళకళలాడిన జలాశయం క్రమంగా కబ్జాలతో మురుగుకూపంగా మారింది. పెద్ద చెరువులోకి వచ్చే వరద కాల్వలు సైతం పెద్దఎత్తున కబ్జాలకు గురికావడం, ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్లలో పెద్దఎత్తున మట్టిని నింపి ఇళ్లను నిర్మిస్తుండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పీర్జాదిగూడ పెద్ద చెరువులో మళ్ళీ చొరబాటుదారులు చెరువును చెరబడుతూ మట్టి పూడ్చి మటుమాయం చేయడానికి కబ్జాదారులు పాదం వోపారు. ఇరిగేషన్,రెవిన్యూ,కార్పోరేషన్ అధికారులు అటువైపు చూడకపోవడంతో కబ్జాదారులు అందినకాడికి తెగనమ్ముకోవాలనే తెగింపుతో విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పని చేసిన ఇరిగేషన్ ఏఈ ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలు చేసి ఆక్రమణ కాకుండా చూడటంతో అతను బదిలీ కావడంతో మళ్ళీ జోరందుకున్నాయి. ప్రస్తుత ఏఈ కి పలుమార్లు చరవాణిలో ఫిర్యాదు చేసిన అక్రమార్కులకు అండగా ఉంటూ చెరువులను మాయం చేయిస్తున్నారని పలువురు స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శంకర్ నగర్ కాలనీ కి అనుకొని అక్రమార్కులు నిర్మించిన ఇళ్లు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తాయని గతంలో సర్వేలో తేల్చారు. తాజాగా హైటెన్షన్‌లైన్ల కింద ఉన్న చెరువు శిఖంలో పెద్దఎత్తున మట్టిని నింపడం చర్చనీయాంశంగా మారింది. రాత్రివేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు పెద్దఎత్తున మట్టిని, నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి శిఖం భూమిలో కుప్పలుగా పోసి చెరువు ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారనే మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేశారు. నిర్మాణాలను గతంలో కూల్చిన అధికారులు మళ్ళీ నిర్మాణం చేస్తుంటే కండ్లప్పగించి చూస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. చెరువు మేడిపల్లి,ఫీర్జాదిగూడ,పర్వతాపూర్ ప్రాంతాల శివారులో ఉండడంతో భూమి విలువ రూ.కోట్లలో పలుకుతున్నది. ఇదే అదునుగా భావించిన కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారు. వీరికి స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దల సహకారం పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఇకనైనా వీటిపై ప్రభుత్వం, హైడ్రాపైనే ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. హైడ్రా అధికారులు చెరువు కబ్జాపై దృష్టిసారించి అక్రమార్కుల చెరల నుండి కాపాడాలని ప్రజలు అనుకుంటున్నారు. అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాలి.

**అక్రమార్కులకు అండగా ఓ మాజీ ప్రజాప్రతినిధి భర్త...**

పీర్జాదిగూడ కార్పొరేషన్ లోని పెద్ద చెరువులో మట్టిని నింపి అక్రమార్కులు దర్జాగా కబ్జాకు పాల్పడటం వెనుక ఓ మాజీ కార్పొరేటర్ భర్త హస్తం ఉందని అందుకే దర్జాగా అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే అండతో అడిందే అటగా పాడిందే పాటగా యద్ధేచ్ఛగా అక్రమించారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ఇరిగేషన్ ఆధికారులే... పెద్ద చెరువుకు శాపం....!**

రాత్రివేళల్లో ఓ ప్రజాప్రతినిధి భర్త సహాయంతో కొందరూ వ్యక్తులు పెద్దఎత్తున మట్టిని, నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి శిఖం భూమిలో కుప్పలుగా పోసి ఇండ్ల నిర్మాణం చేస్తుండగా అదారాలు ఇచ్చిన ఇరిగేషన్ ఏఈ అక్రమార్కులకు సహకరిస్తుండటంతో విచ్చల విడిగా నిర్మాణాలు చేస్తూ చెరువు ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని ఇరిగేషన్ ఆధికారులే పెద్ద చెరువుకు శాపంహా మారాదని ప్రజలు వాపోతున్నారు.

**ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్......**

జీవవైవిధ్య జలాశయంగా గుర్తించిన అమీన్‌పూర్ పెద్దచెరువుకు అనుబంధంగా ఉన్న ఏడు గొలుసుకట్టు చెరువులను కాపాడాలని హరిత ట్రిబ్యునల్ ధర్మాసనం గతంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ మేరకు గొలుసుకట్టు చెరువుల శిఖం, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను పరిరక్షించాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ హెచ్‌ఎండీఏ, కలెక్టర్లకు ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు కీలకమైన పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించినా కాపాడడంలో మాత్రం అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. చెరువు చుట్టుపక్కల ఉన్న ఎఫ్‌టీఎల్‌తో పాటు శిఖం సైతం కబ్జాలకు గురైంది. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల పరిధిలో ఓ స్కూల్, పలు కాలనీలను పెద్దఎత్తు నిర్మించారు. గతంలో శంకర్ కాలనీలోని ఇళ్లు, ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తాయని గతంలో కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో చెరువులో కబ్జాలు కొద్దికాలంపాటు ఆగినా తాజాగా పెద్ద ఎత్తున శిఖం కబ్జాలు జరగడంపై చుట్టుపక్కల కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కనుమరుగయ్యే ప్రమాదం.......**

పెద్దచెరువుకు దిగువభాగంలో ఉన్న చిన్నచెరువు నుంచి వరద నీరు ప్రవహించి దిగువన చెరువులోకి చేరుతుంది. గొలుసుకట్టు చెరువుల వ్యవస్థలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా ఉన్న పెద్ద చెరువు ఇలాగే కబ్జాలకు గురైతే పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. చుట్టూ ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లతో కాంక్రీటు జంగల్‌గా మారుతున్న నేపథ్యంలో మధ్యలో ఉన్న సహజ జలాశయాన్ని కాపాడేందుకు అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**చెరువులను రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి**

**రచ్చ కిషన్, మేడిపల్లి మండలం సీపీఐ కార్యదర్శి:**

మేడిపల్లి మండలంలో చెరువులు, కాల్వలపై ఆక్రమణలు పెరుగుతున్నాయని రచ్చ కిషన్ అన్నారు. హైడ్రా చర్యలు సరిపోవడం లేదని, అధికారుల నిర్లక్ష్యం వల్ల భూకబ్జాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. చెరువులను రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**– వెంకట నర్సింహ్మ రెడ్డి,తహసీల్దార్ మేడిపల్లి**

పెద్ద చెరువులో మట్టిని పోసి నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కొందరు ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టాలు ఉన్నాయని ఇంటి నిర్మాణాలు చేస్తే గతంలోనే కూల్చివేశాం. మళ్లీ నిర్మాణాలు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

## కీశే తోడే పద్మా రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదానం



బెల్లంపల్లి, ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం కీర్తిశేషులు తోడే పద్మా రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా నివాసి తోడ వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం చేసినట్లు తెలిపారు .

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పద్మా రెడ్డి గారు సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీరామ్,నాయకులు పీక లక్ష్మణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సింగ్, పసుపులేటి వెంకటేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి కూలీలు పనివేళల్లో అప్రమత్తంగా ఉండాలి



జన్నారం, ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర) : ఉపాధి హామీ కూలీలు పనివేళల్లో అప్రమత్తంగా ఉండాలని ఎం పిడిఓ ఉమర్ షరీఫ్ సూచించారు. బుధవారంరో జున జన్నారం మండలంలోని చింతగూడ గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆ యన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగల కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. అనంతరం సర్పంచ్ సూతరి సుమ లత వినయ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని జ రుగుతున్న ప్రాంతంలో కూలీలకు ఓఆర్ఎస్, ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని, ఎండ నుంచి రక్షణ కోసం నీడ ఉండేందుకు నెట్ ను ఏర్పాటు చేశామని ఆమె తెలుపుతూ కూలీలకు ఓఅర్ ఎస్ మజ్జిగ ప్యాకెట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపిపి సూతరి వినయ్ కు మార్, కార్యదర్శి రాజన్న, ఉ పసర్పంచ్ అసంపెల్లి కావ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ముధోల్:24ఏప్రిల్:విజన్ ఆంధ్ర : వేసవి కాల దృశ్య కాలనీలో నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విట్టోలి సర్పంచ్ కాలేవార్ రుచిత –దిగంబర్ చెప్పారు. శుక్రవారం గ్రామపంచాయతీ నిధులతో ఎస్సీ కాలనీలో బోరు మోటర్ ను బిగించి వాటర్ ట్యాంకు ద్వారా నీటిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమస్యలు ఉన్న కాలనీలో తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉ ప సర్పంచ్ శివరాజ్, వార్డు సభ్యులు దత్తు, భీం రావు తోపాటు తదితరులున్నారు.



# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### ముగ్గురు లబ్ధిదారులకు రూ. 4.75 లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాల అందజేత



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ఒక వరమని, ఆపదలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించడంలో ఈ నిధి కీలక పాత్ర పోషిస్తోందని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం చింతల్‌లోని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన ఎల్ఓసీ (ావ్వతీ శీట జతీవసఱ) పత్రాలను ఆయన అందజేశారు. ఇన్ కమింగ్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నియోజకవర్గ పరిధిలోని ముగ్గురు వ్యక్తులకు ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు

రంగారెడ్డి నగర్ డివిజన్ (127): చెందిన లబ్ధిదారుడు టీ.ఎన్. బుచ్చమ్మ (భర్త కృష్ణయ్య) కు రూ. 1,50,000/–, సూరారం డివిజన్ (129): న్యూ షాపూర్ నగర్‌కు చెందిన మేకల హర్షవర్ధన్ (తండ్రి కృష్ణ) కు రూ. 2,00,000/–, జీడిమెట్ల డివిజన్ (132): అయోధ్య నగర్‌కు చెందిన బోయ హనుమంతు (తండ్రి బి. నర్సప్ప) కు రూ. 1,25,000/– మొత్తం రూ. 4.75 లక్షల విలువైన సహాయక పత్రాలను ఆయా డివిజన్ల నాయకులతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేసి, వారికి ధైర్యం చెప్పారు.

“నియోజకవర్గ ప్రజల సంక్షేమమే మా ప్రాధాన్యత. వైద్య ఖర్చుల కోసం పేద కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఎప్పటికప్పుడు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నాం అని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ. సిద్దిక్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, బషీరుద్దీన్, లక్ష్మణ్, బాలు నేత, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, అరుణ రెడ్డి, హరి ప్రసాద్, హనుమంతు, ఎర్వ బంటి, రమ్మీ, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేయండ

### - బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన ఈధులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్.

నందిగామ:ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర న్యూస్) : నందిగామ మండల పరిధిలోని ఈధులపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 25,26 వ తేదీలలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈధులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ శుక్రవారం బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి షాద్ నగర్ వారి కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్,చెవుల బాస్కర్,శ్రీధర్ గౌడ్, మరియు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నైపుణ్య అబివృద్ధి శిక్షణ అవగాహన సదస్సు

### - నైపుణ్యతతోనే ఉద్యోగాలు సాధించగలం వెడ్మ బొజ్జు పటేల్



ఉట్నూర్, ఏప్రిల్ 24, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండలం కేబీ కాంప్లెక్స్ వైటిసిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమగ్ర గిరిజన అబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్య అబివృద్ధి శిక్షణ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ఁజ సిబ్బంది మరియు ఐటీడీఏ ఏపీవో ఆత్రం భాస్కర్ ఎమ్మెల్యే భోజ్జును సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువులో డిగ్రీ పట్టా పొందడం ఎంత ముఖ్యమో దానికి నైపుణ్యత కలిగి ఉండడం అవసరం అన్నారు. విద్యార్థులు ఎంత చదువుకున్న మనలో స్కిల్ లేకుంటే నిరుపోయగం, ప్రజా ప్రభుత్వం విద్యార్థులు యువత పట్ల నైపుణ్య అబివృద్ధి కార్యక్రమాలు, ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని తెలియజేస్తూ ఉద్యోగాలు సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోడుంది అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలియజేయడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమమే 99 రోజుల యాక్షన్ ప్లాన్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ, గిరిజన యువతను చైతన్య పరిచేందుకు అనేక ప్రభుత్వ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్, ఏపీవో ఆత్రం భాస్కర్, డిప్యూటీ డిఈవో గోడం చందన్, ఐటీడీఏ సిబ్బంది, అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె: భైంసాలో బీఆర్ఎస్ మద్దతుతో తీవ్రతరం

భైంసా :ఏప్రిల్ 24:విజన్ ఆంధ్ర : రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న టీఎస్ఆర్టీసీ డ్రైవర్ల సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. భైంసాలో సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించడంతో ఆందోళన తీవ్రతరం అయింది. ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి విలాస్ గాదేవార్ సమ్మెకు సంఘీభావం తెలిపారు.

విలాస్ గాదేవార్ మాట్లాడుతూ, ఆర్టీసీ డ్రైవర్ల సమస్యలను, డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారతాయని హెచ్చరించారు.

ఇటీవల డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై గాదేవార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్టీసీ కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గాదేవార్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి, డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ డ్రైవర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ...

బోధన్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) బోధన్ మండలంలోని భవాని పేట్ గ్రామంలో బోధన్ శాసనసభ్యులు ప్రభుత్వ సలహాదారులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు, అంగన్వాడి భవన నిర్మాణానికి12 లక్షల రూపాయలు, వ్యవసాయ దొంకలకు మట్టికి 11 లక్షల రూపాయలు పనులకు నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా శుక్రవారం పీసీసీ డెలిగేట్ గంగా శంకర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ ల చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాలు చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వరావు, బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ లిఖిత, గ్రామ సర్పంచ్ నాగేంద్ర వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు తోట గంగాధర్, బోధన్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంగోని యజ్ఞేశ్ , మాజీ ఎంపీటీసీ పోశెట్టి , కొడాలి గోపి, సుబ్బారావు, వార్డు సభ్యులు లింగారం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్, కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 24 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన దాగూర్ తార బాయ్ అనారోగ్య కారణాలతో మృతి చెందగా వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ రవీందర్ లు భౌతికకాయంను సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనారోగ్య కారణాలతో ఇటీవలే మృతి చెందిన నెవ ఎలికొండ ఓదయ్య, నమిలికొండ సాంబమూర్తి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉ ఒడడం వల్ల అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని తెలిపారు. మార్కెట్ లో రైతులు ధాన్యాన్ని ఉదయం ఆరబెట్టుకుని సాయంత్రం కుప్పగా దగ్గరికి చేసుకోవాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతను నమోదు అవుతున్న నేపథ్యంలో రైతులు ఉదయం లేదా సాయంత్రం వ్యవసాయ క్షేత్రం కు వెళ్లాలని మధ్యాహ్నం ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. పట్టణ వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో
సిద్దిపేట జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూరుగు కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పార్కు ప్రహారీ కూల్చివేతపై ఆగ్రహం!

### - జోనల్ కమిషనర్‌కు మైసమ్మనగర్ కమిటీ ఫిర్యాదు.. నిందితుడిపై కఠిన చర్యలకు ఆదేశం

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే సహించేది లేదని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ స్పష్టం చేశారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మనగర్ బి-బ్లాక్‌లో ఉన్న బుద్ధ విహార్ పార్క్ ప్రహారీ గోడను అక్రమంగా కూల్చివేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఘటన నేపథ్యం: మైసమ్మనగర్ బి-బ్లాక్ కమిటీ సభ్యులు శుక్రవారం జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుద్ధ విహార్ పార్కులో ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు (చదును చేయడం) జరుగుతున్నాయని తెలిపారు. అయితే, పక్కనే ఉన్న షిర్డీ హిల్స్ బస్తీకి చెందిన ఒక వ్యక్తి ఎటువంటి కారణం లేకుండానే ప్రభుత్వానికి చెందిన పార్కు ప్రహారీ గోడను కూల్చివేసి, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ సభ్యుల ఫిర్యాదుపై జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం తీవ్రమైన నేరమని పేర్కొంటూ..సదరు వ్యక్తిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని..



పార్కు అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని.. చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ లావణ్యను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మైసమ్మనగర్ బి-బ్లాక్ అధ్యక్షుడు బసవప్ప, జనరల్ సెక్రటరీ బండారి రవీందర్‌రెడ్డి, బస్తీ పెద్దలు ఎల్.ఎ.సి. వెంకటేష్, హనుమంతు, పాపిరెడ్డి, జమేదార్ సంతోష్, శ్రీశైలంచారి, రమేశ్ చారి, కుర్మారెడ్డి, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### - వాసవి మాత జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రకటించడంపై ఆర్యవైశ్యుల హర్షం

గజ్వేల్, 24 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : కన్యాకా పరమేశ్వరి వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర అధికారిక వేడుకగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ,కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, సిద్ది బిక్షపతి, ఎర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ద్వారా ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి సముచిత గౌరవం కల్పించారని నాయకులు



కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని కులాలకు, వర్గాలకు న్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరికను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### - రాష్ట్ర, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర మోకుదెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్

హుస్నాబాద్, విజన్ఏ ఆంధ్ర ఏప్రిల్ 24 : ఆర్టీసీ కార్మికుల న్యాయరమైన డిమాండ్ల సాధనలో భాగంగా గురువారం నర్సంపేట డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం చేసుకోవడం చాలా బాధాకరమైనటువంటి విషయమని అతని ఆత్మ బలిదానానికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పాక శ్యామ్ సుందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా మూడవరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట నిరసన కార్యక్రమంలోబుర్ర శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.అనంతరం డిపో ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ

గౌడ కులానికి చెందిన శంకర్ గౌడ్ ఆర్టీసీ డిమాండ్ల సాధనకు ఆత్మబలిదానం చేసుకోవడం యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని కలచివేసిందని గౌడ సంఘం తరపున ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నామన్నారు..ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించాలని ఆత్మహత్యలతో ఆత్మ బలిదానాలతో ప్రాణాలు పోతాయి తప్ప అనుకున్నది ఏది సాధించలేమని,ప్రత్యక్ష పోరాటాలతో ప్రభుత్వంతో కొట్లాడి డిమాండ్లను సాధించేందుకు కృషి చేయాలని ఆర్టీసీ కార్మికులను



కోరారు.డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని, అదేవిధంగా కాలయాపన చేయకుండా వెంటనే కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులపై కనువిప్పు కలగాలని చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించి ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు శ్యాంసుందర్ , ఆర్టీసీ హుస్నాబాద్ డిపో జేఏసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఆర్టీసీ కార్మికులు రామ్మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి, మోహన్, భాగ్యలక్ష్మి, శైలజ, రజిత, జ్యోతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పండుగల జాబితాలో వాసవి మాత జయంతి



జన్నారం, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర పండుగల జాబితాలో వాసవి మాత జయంతిని చేర్చడం ఆనందించాల్సిన విషయమని జన్నారం వర్తక సంఘం అధ్యక్షులు వొజ్జల వామన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రా ష్ట్ర పండుగల జాబితాలోకి చేర్చిన సందర్భంగా బుధవారంరోజున వామన్ కుమార్ సంఘం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ తోపాటు మంత్రులకు కృత జ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ఆర్యవైశ్యుల చిరకాల వాంఛ అని ప్ర భుత్వం తీసుకున్న నిర్ణయం ములంగా సమాజా నికి గౌరవం కలిగించిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆర్య వై శ్య కార్పొరేషన్, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ ట్రస్ట్ కృషిని కూడ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి జక్కు రమేష్, కోశాధికా రి కొమురవెల్లి శివరామకృష్ణ వున్నారు.

## శంకర్ గౌడ్ మృతి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యే:

**- వంటేరు ప్రతాప్ రెడ్డి**

**-గజ్వేల్‌లో ఆర్టీసీ కార్మికుల భారీ ర్యాలీ**

**-అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**

**-మృతుడి కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్**

గజ్వేల్, 24 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వ మొండివైఖరే కారణమని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ధ్వజమెత్తారు. శంకర్ గౌడ్ మృతికి నిరసనగా గజ్వేల్ పట్టణంలో ఆర్టీసీ కార్మికులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మనస్తాపం చెందిన నర్సంపేట డిపో కార్మికుడు శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని, 80 శాతం గాయాలతో చికిత్స పొందుతూ ఆయన మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. ప్రభుత్వానికి కమిషన్ల మీద, అవినీతి అక్రమాల మీద, భూ కబ్జాల మీద ఉన్న శ్రద్ధ.. కార్మికుల ప్రాణాల మీద లేదు. కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం దారుణం, అని మండిపడ్డారు. ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించాలన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ఆర్టీసీ కార్మికులను తక్షణమే చర్చలకు పిలిచి, మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగారావు, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, పంగ మల్లేశం, అర్జున్ గౌడ్, రాణి సత్యనారాయణ గౌడ్, ఊడెం కృష్ణారెడ్డి, జక్కుద్దీన్, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, గోలి మమతా సంతోష్, మామిడి శ్రీధర్, కామిని మురళి, కోట బాబు మరియు ఇతర బిఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ జేఏసీ సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చిల్లర మాటలు మానుకోవాలి

**- మోడీపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలి.**

**- బీజేపీ మండల ఉపాధ్యక్షులు మెడిశెట్టి కృష్ణ మోహన్ గుప్త ఆగ్రహం.**

**- ఖర్గే వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం.**

**- నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టి బొమ్మ దహనం.**



నందిగామ:ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రధానిని అవమానించడమేనని,తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని మోడీకి క్షమాపణ చెప్పాలని బీజేపీ మండల ఉపాధ్యక్షులు మెడిశెట్టి కృష్ణ మోహన్ గుప్త తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారత ప్రధాని నరేంద్ర మోడీ నీ టెర్రరిస్ట్ తో పోల్చిన సందర్భంగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మోహన్ గుప్త మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనగా,పరువు నష్టం కలిగించేలా ఉన్నాయని,కాంగ్రెస్, డీఎంకేలు దేశ ప్రజలను అవమానించాయని,ప్రధాని మీద దాడి ద్వారా ప్రజల తీర్పును అవమానిస్తున్నాయని విమర్శించారు. ఖర్గే వ్యాఖ్యలు అనుచితమైనవని, అవమానకరమైనవని,ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైనవని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వ్యాఖ్యలను ప్రోత్సహించకుండా గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి హేమంత్ నాయక్,బీజేపీ సీనియర్ నాయకులు దేపల్లి అశోక్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ అశోక్ గౌడ్, రాజశేఖర్,ప్రవీణ్, రామారావు,బాల్ శెట్టి సురేష్ గౌడ్,ఎర్రగారి రాములు పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల హక్కులపై రాజీ లేదు

**మున్సిపాలిటీలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కఠిన సందేశం**

బెల్లంపల్లి ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర : హైదరాబాద్ బేగంపేట టూరిజం ప్లాజాలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు

ఈ సమావేశానికి ఎస్సీ, ఎ స్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ తదితరులు హాజరయ్యారు.

సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నియామకాలు, బదిలీలు, ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మున్సిపాలిటీలో ప్రత్యేక లైజనింగ్ అధికారిని నియమించాలని సూచించారు. పరిశుద్ధ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించడంతో పాటు, 60 సంవత్సరాలు దాటిన కార్మికులను తొలగించిన పక్షంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు.

కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ హెల్మెట్, యూనిఫాం, గ్లౌజులు, మాస్కులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పీఎన్‌సీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ కాస్టోడియన్‌గా పని చేస్తుందని, ఎలాంటి సమస్యలు ఉన్నా కమిషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ ఒ రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ, జాయింట్ డైరెక్టర్ ఫల్గున్, హైదరాబాద్ మున్సిపల్ ఆర్డీ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో మూగజీవాలకు జీవజలం..

**లయన్స్ క్లబ్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయం!**

**పక్షుల దాహార్తి నివారణకు 'నీరు--గింజలు' పంపిణీ.. పర్యావరణ పరిరక్షణకు కార్యాచరణ**

**ఎన్విరాన్‌మెంట్ సర్వీస్ వీక్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): మండుటెండల తీవ్రతతో అలమటిస్తున్న పక్షులు, ఇతర మూగజీవాలకు ఊరటనిచ్చేలా లయన్స్ క్లబ్ సభ్యులు చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. ప్రకృతి సంరక్షణకు కట్టుబడి ఉన్న లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఎన్విరాన్‌మెంట్ సర్వీస్ వీక్"లో భాగంగా పక్షులకు నీరు, గింజలు అందించే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చెట్లకు, ఇళ్ల డాబాలపై మట్టి పాత్రలను ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపడంతో పాటు పక్షులకు ఆహారంగా ధాన్య గింజలను ఉంచారు. మండే ఎండల కారణంగా దాహంతో అలమటిస్తున్న పక్షులకు ఇది జీవాధారంగా మారింది.

ప్రతి ప్రాణికీ జీవించే హక్కు ఉంది

ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతలో ప్రతి జీవి కీలకమని పేర్కొన్నారు. "సృష్టిలో ప్రతి ప్రాణికీ జీవించే హక్కు ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే జీవవైవిధ్యాన్ని సంరక్షించాల్సిందే. వేసవిలో పక్షుల కోసం నీరు, గింజలు ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆయన అన్నారు.

'మన పరిసరాలు -- మన బాధ్యత' నినాదంతో ముందడుగు

"మన పరిసరాలు -- మన బాధ్యత" అనే నినాదంతో లయన్స్ క్లబ్ సభ్యులు క్షేత్రస్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. ప్రతి ఇంటి ముందూ ఒక పాత్ర నీరు ఉంచాలని, పక్షులకు గింజలు అందించాలని సభ్యులు ప్రజలకు పిలుపునిస్తున్నారు.

సేవా కార్యక్రమాలకు ప్రజల ప్రశంసలు

పక్షుల ప్రాణాలను కాపాడే ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు మద్దతు తెలుపుతూ అభినందనలు తెలియజేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు. మానవత్వాన్ని ప్రతిబింబించేలా, మూగజీవాల ప్రాణాలను కాపాడే దిశగా లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంలో చైతన్యాన్ని నింపుతూ ఆదర్శంగా నిలుస్తోంది విజన్ ఆంధ్ర యాజమాన్యం పేర్కొంది.



# దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

## - కుల్కచర్ల చౌరస్తాలో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేస్తున్న భాజపా నాయకులు.

కుల్కచర్ల, ఎప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) : భారతదేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కుల్కచర్ల భాజపా మండల అధ్యక్షుడు వెంకటేష్, టెలికం బోర్డు అడ్వైజరీ మెంబర్ వెంకటయ్య గౌడ్ తెలిపారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా కుల్కచర్ల చౌరస్తాలో మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మను భాజపా నాయకులు దహనం చేశారు. వారు మాట్లాడుతూ...జాతీయ పార్టీకి అధ్యక్షుడుగా ఉన్న ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీని ఉగ్రవాది అనడం సరికాదన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయులను అవమానించినట్లే అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఖర్గేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు జానకీరాం, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, చంద్రలింగం, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య రెడ్డి, సర్పంచి అంజిలయ్య, నాయకులు కర్ణయ్య, మల్లేశం, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కఠిన సేవ పథకం కు సీఐ రవీందర్ ఎంపిక.

## - జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ అభినందనలు.



మహబూబాబాద్ ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర) 2025 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సేవలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రకటించిన "కఠినసేవా" పతకం కు గార్ల బయ్యారం సిఐ లోడిగరవీందర్ ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ చేతుల మీదుగా సిఐ. రవీందర్ పథకాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ డాక్టర్ శబరీష్ సీఐ రవీందర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# జహీరాబాద్ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఉద్రిక్తం

జహీరాబాద్ ఏప్రిల్ 24 (విజన్ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్పర్సన్తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు సమూహంగా ఎన్నికకు గైర్హాజరు కావడంతో ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయి రసాభాసగా మారింది. ఎన్నిక సమయానికి ఎమ్మెల్యే మాణిక్రావు తన అనుచరులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అయితే కాంగ్రెస్ సభ్యులు ఎవరూ హాజరుకాకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎన్నికను బహిష్కరించారని ఆరోపించారు. అధికారులను అడ్డం పెట్టుకుని ఎన్నికలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే మండిపడ్డారు. అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ ఘటనతో జహీరాబాద్ మున్సిపాలిటీలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపిన భీమ్ ఆర్మీ

## - ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడి చేస్తాం

## - రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్ధూ రావణ్



జహీరాబాద్ ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర): జహీరాబాద్ పట్టణంలోని బస్ డిపో వద్ద కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ సిద్ధూ రావణ్ తన బృందంతో కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. సమ్మె మూడో రోజు కొనసాగుతున్న సందర్భంగా ఆయన కార్మికులతో ఐక్యత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్ధూ రావణ్ మాట్లాడుతూ... వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజుపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ ఆత్మాహుతి ఘటనను తీవ్రంగా ఖండించారు. ఆయన మరణం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 900 రోజులు గడిచినా అమలు కాలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పరిపాలనలో రాష్ట్రం అప్పులపాలు అవుతోందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఉదాహరణగా చూపిస్తూ, ప్రజలు ఐక్యంగా ఉంటే ఏ ప్రభుత్వం అయినా మారాల్సిందేనని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాటిలో ముఖ్యంగా : ఆర్టీసీ సంస్థను ప్రభుత్వ సేవల్లో విలీనం చేయడం, 2021లో 30శాతం ఫిట్మెంట్తో, 2025 పారిటీ అమలు చేయడం, ఆర్టీసీ రుణాలను ప్రభుత్వం తీసుకుని బడ్జెట్లో 3 శాతం కేటాయించడం, 2017 ప్రకారం అలవెన్సులు, అడ్వాన్స్లు, వేతనాలు మరియు రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించడం, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, జేఏసీ నాయకులు మాణిక్, వసీం, చంద్రయ్య, శ్రీనివాస్, రాజు, వీరన్న, స్వాతి తదితరులు పాల్గొన్నారు. భీమ్ ఆర్మీ సభ్యులు సలీం, శ్రీకాంత్, సందీప్, నాని, భాను ప్రసాద్, సాయి కుమార్ తదితరులు మద్దతు తెలిపారు.

# నిర్మాణ రంగంలో మరో నిరుపేద బలి: ఊర్జిత గోల్డెన్ లీఫ్‌లో విషాదం

## నిర్లక్ష్యమే ప్రాణం తీసింది.. భవనంపై నుంచి పడి ఒడిస్సా కూలీ మృతి

## కాంట్రాక్టర్, ఓనర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర ): ఉపాధి కోసం సుదూర ప్రాంతం నుండి వచ్చిన ఓ భవన నిర్మాణ కార్మికుడు, భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. గుండ్ల పోచంపల్లిలోని 'ఊర్జిత గోల్డెన్ లీఫ్' విల్లాస్ నిర్మాణంలో జరిగిన ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల తెలిపిన కథనం ప్రకారం.. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన తులసి లక్ష్మణరావు (40), తండ్రి సుగుంట, గత 10 ఏళ్లుగా బతుకుతెరువు నిమిత్తం హైదరాబాద్‌కు వలస వచ్చి మచ్చ బొల్లారంలోని గోపాల్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. గురువారం (ఏప్రిల్ 23) మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో, ఊర్జిత గోల్డెన్ లీఫ్‌లో జరుగుతున్న నిర్మాణ పనుల్లో భాగంగా మొదటి అంతస్తులో గోడలకు బొంగు కట్టలు (స్కాఫోల్డింగ్) కడుతుండగా, ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు.

ఆసుపత్రికి తరలించేలోపే అనంత లోకాలకు..

ఈ ప్రమాదంలో లక్ష్మణరావు తలకు తీవ్రమైన గాయం కావడంతో రక్తస్రావమై స్పృహ కోల్పోయాడు. తోటి కార్మికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అయితే, మార్గమధ్యంలోనే పరిస్థితి విషమించడంతో, ఆసుపత్రికి చేరుకునేసరికి లక్ష్మణరావు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

దిక్కులేనిదయిన నిరుపేద కుటుంబం

బతుకుదెరువు కోసం భార్య రమణమ్మ, ఇద్దరు ఆడపిల్లలతో కలిసి నగరానికి వచ్చిన లక్ష్మణరావు మరణంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన భార్యాపిల్లల రోదనలు ఆసుపత్రి ప్రాంగణంలో అందరినీ కంటతడి పెట్టించాయి.

కేసు నమోదు – దర్యాప్తు

కార్మికుల రక్షణ కోసం ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు, భద్రతా పరికరాలు (ఖుటవ్ఎ దీవశ్రీం, ఎవశ్రీఎవ్ం) కల్పించకుండా పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్, ఓనర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనపై లోతైన దర్యాప్తు జరుపుతున్నట్లు ఫేక్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ విజయ్ వర్ధన్ తెలిపారు.

# ఘనంగా పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం



ముధోల్: 24ఏప్రిల్:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థ 1992 ఏప్రిల్ 24న ఆవిర్భావం జరిగిందన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు ,గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి ప్రణాళిక పనుల పైన చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు మంచినీరు, వీధి దీపాలు, శానిటేషన్ సమస్యలు లేకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రావుల లావణ్య శ్రీనివాస్,రుచిత దిగంబర్, ఉప సర్పంచ్ లు శివరాజ్, సురుగుల సావిత్ర కోటయ్య పంచాయతీ కార్యదర్శులు అనూష, గంగాధర్ వార్డు సభ్యులు వీడిసి సభ్యులు గ్రామస్తులు అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి – ప్రభుత్వ హత్యగా ఖండిస్తున్నాం

ఆత్మహత్యలు కాదు... పోరాటంతోనే హక్కులు సాధించాలి: బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ గారి దుర్మరణం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ ఘటనను ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు ఒత్తిడుల ఫలితంగా జరిగిన "ప్రభుత్వ హత్య"గా బీసీ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుంది. ఆర్టీసీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టిన సందర్భంలో, ప్రభుత్వం స్పందించకపోవడం, సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. ఇది కేవలం ఒక కుటుంబానికి జరిగిన నష్టం కాదు, మొత్తం కార్మిక వర్గానికి జరిగిన అన్యాయం. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలు చేసుకోకూడదని, సమస్యలపై ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రాణాలు కోల్పోవడం సమస్యకు పరిష్కారం కాదని, సంఘటిత శక్తితోనే న్యాయం సాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు బీసీ జేఏసీ పూర్తి మద్దతు తెలుపుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి బాధిత కుటుంబానికి తగిన పరిహారం ఇవ్వాలి ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాము. శంకర్ గౌడ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.